నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 27-3-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 197 | పేజీలు:4 | వెల: రూ.1/-

ఉత్తరాఖండ్ స్పీకర్‌గా రితూ ఖండూరీ.. తొలి మహిళా స్పీకర్‌గా రికార్డు!

ఉత్తరాఖండ్ మార్చి 26: ఉత్తరాఖండ్ అసెంబ్లీ స్పీకర్‌గా రితూ ఖండూరీ ఎన్నికయ్యారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉత్తరాఖండ్ అసెంబ్లీకి ఎన్నికైన తొలి మహిళా స్పీకర్‌గా నిలిచారు. ఇటీవల ముగిసిన ఎన్నికల తర్వాత తొలిసారి సమావేశమైన ఉత్తరాఖండ్ అసెంబ్లీ శనివారం నూతన స్పీకర్‌గా రితూ ఖండూరీని ఎన్నుకున్నది. అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన రితూ ఖండూరీని సీఎం పుష్కర్ సింగ్ ధామీ అభినందించారు. ఆమె సారథ్యంలో రాష్ట్ర అసెంబ్లీ నూతన చరిత్ర సృష్టిస్తుందని వ్యాఖ్యానించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొట్‌ద్వార్ స్థానం నుంచి కాంగ్రెస్ ప్రత్యర్థి సురేంద్ర సింగ్ నెగిపై విజయం సాధించారు. అంతకుముందు 2017 ఎన్నికల్లో యంకేశ్వర్ స్థానం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పుష్కర్ సింగ్ ధామీ ఓటమి పాలవ్వడంతో సీఎంగా బీజేపీ అధిష్ఠానం రితూ ఖండూరీకి చోటు కల్పిస్తుందని వార్తలొచ్చాయి. రితూ ఖండూరీ.. ఉత్తరాఖండ్ మాజీ సీఎం బీసీ ఖండూరీ తనయ కావడం గమనార్హం.

ఉత్తరాఖండ్ మాజీ గవర్నర్ బేబీ రాణి మౌర్య శుక్రవారం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణం చేశారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆగ్రా రూరల్ స్థానానికి ఎన్నికయ్యారు. అంతకుముందు ఆమె ఆగ్రా తొలి మహిళా మేయర్‌గా పని చేశారు.

ఉక్రెయిన్ హాస్పిటళ్లపై పెరుగుతున్న దాడులు: డబ్ల్యూహెచ్‌వో

జెనీవా, మార్చి 26:: ఉక్రెయిన్‌లోని హాస్పిటళ్లు, అంబులెన్సులు, డాక్టర్లపై వేర్వేరుగా 70 దాడులు జరిగినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. ఆ దాడుల సంఖ్య రోజువారీగా పెరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. ఆరోగ్య కేంద్రాలపై దాడి ఆధునిక యుద్ధంలో వ్యూహాత్మక చర్యగా మారినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఇప్పటి వరకు ఉక్రెయిన్‌లో హెల్త్‌కేర్ కేంద్రాలపై 72 దాడులు జరిగినట్లు డబ్ల్యూహెచ్‌వో ధ్రువీకరించింది. ఈ దాడుల్లో సుమారు 71 మంది మృతిచెందారని, 37 మంది గాయపడినట్లు ఆరోగ్య సంస్థ వెల్లడించింది. వైమానిక దాడుల వల్ల హాస్పిటళ్లు ధ్వంసం అయ్యాయని, మెడికల్ ట్రాన్స్‌పోర్ట్స్, సప్లయ్ స్టోర్స్ కూడా దెబ్బతిన్నట్లు డబ్ల్యూహెచ్‌వో చెప్పింది. కొన్ని సందర్భాల్లో వైద్య ఆరోగ్య సిబ్బందిని, రోగుల్ని కూడా కిడ్నాప్ చేసినట్లు తెలుస్తోంది. రోజువారిగా హాస్పిటళ్లను టార్గెట్ చేస్తున్న ఘటనలు పెరగడం ఆందోళనకరంగా ఉన్నట్లు ఉక్రెయిన్ ప్రతినిధి జార్నో హబిచ్ తెలిపారు. డాక్టర్లు, నర్సులకు ఆరోగ్య కేంద్రాలు సురక్షిత ప్రదేశాలు కావాలని, కానీ ఇలా జరగడం దారుణమన్నారు.

ఆదివాసీలకు సేవ చేయడం సంతోషం : గవర్నర్ తమిళిసై

నాగర్ కర్నూల్, మార్చి 26: గిరిజనులు, ఆదివాసీలకు సేవ చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. శనివారం జిల్లాలోని అప్పాపూర్‌లో నల్లమల చెంచుపెంటలకు చెందిన గిరిజనులతో సమావేశమయ్యారు. అటవీశాఖ చేపట్టిన కార్యక్రమాల ప్రదర్శనను వీక్షించారు.

ఈ సందర్భంగా గిరిజనులతో సమావేశమై, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆదివాసిలకు సూచించారు. ఆరోగ్య ఉపకేంద్రం, టైలరింగ్ శిక్షణా కేంద్రం, ఆశ్రమ పాఠశాలలను గవర్నర్ తమిళిసై ప్రారంభించారు.

అనంతరం గరవ్నర్ మాట్లాడుతూ.. ఓ వైద్యురాలిగా మీ జీవన స్థితిగతులపై ఆందోళనగా ఉంటుందన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. న్యూట్రిషన్ పథకం చాలా ప్రత్యేకమైందని, టూ వీలర్ అంబులెన్స్, రాజశ్రీ కోళ్లు, మందులు అందించడం ఆనందం కలిగిస్తుందన్నారు.

భౌరాపూర్ పథకం ఇతర పెంటలకు విస్తృతం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పని చేయాలని సూచించారు. తన ప్రయత్నంలో సహకరించిన రెడ్ క్రాస్, కలెక్టర్, తదితర శాఖలకు అభినందనలు తెలిపారు. సర్పంచులకు ద్విచక్ర అంబులెన్స్‌లను అందజేసిన గవర్నర్ పర్యటన అనంతరం శ్రీశైలం వెళ్లారు.

చైనాకు సున్నితంగా షాక్ ఇచ్చిన మోదీ

న్యూఢిల్లీ, మార్చి 26: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భారత్ పర్యటనకు గురువారం వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం సున్నితంగా, దృఢంగా, వినమ్రంగా తిరస్కరించింది. వాంగ్ దాదాపు రెండేళ్ళ తర్వాత ఆకస్మికంగా భారత్ పర్యటనకు వచ్చారు.

తూర్పు లడఖ్‌లో భారత్-చైనా మధ్య ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు జరుగుతున్న చర్చల్లో పురోగతి కనిపించని నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది.

ప్రధాని మోదీ శుక్రవారం ఉత్తర ప్రదేశ్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు. వాంగ్ యీ న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లతో చర్చలు జరిపారు.

వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వెంబడి నెలకొన్న సమస్యలపై జైశంకర్ చర్చించారు. 2020 ఏప్రిల్ నుంచి ఎల్‌ఏసీ వెంబడి అసాధారణ రీతిలో మోహరించిన దళాలను చైనా ఉపసంహరించే వరకు ఇరు దేశాల మధ్య పరిస్థితులు సాధారణ స్థితికి చేరబోవని స్పష్టం చేశారు.

వాంగ్ మాట్లాడుతూ, ఇరు దేశాలు దీర్ఘకాలిక దృష్టితో వ్యవహరించాలన్నారు. సరిహద్దు వివాదానికి అతీతంగా సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావాలన్నారు.

భారత దేశంతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలని తాము కోరుకుంటున్నామన్నారు. అయితే జైశంకర్ స్పందిస్తూ, మొదట ఎల్‌ఏసీ వెంబడి ప్రతిష్టంభన పరిష్కారమవాలని స్పష్టం చేశారు. చైనాతో సుస్థిర సంబంధాలను కోరుకుంటున్నామన్నారు.

చరిత్రలో నేటినిజం

కం॥ పోరాడుట పనుట చెసెడి
రాసెడ్లను బట్టి నుడుతి ప్రాడల మార్చున
"త్రిస్కాఫ్రెబ్బాండెజ్"నకు
భాసురశ సమతేజ దాసగి స్రతిభయశంబ

(మార్చి 27 ఆస్కార్ ఫెర్నాండెజ్ జననం...) -రాధశ్రీ

సెల్: 9494481210

మన ఊరు - మన బడిలో ఎన్ఆర్ఐలు భాగస్వామ్యం కావాలి.. కేటీఆర్ పిలుపు

హైదరాబాద్, మార్చి 26:ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కొనసాగుతోన్న విద్యా యజ్ఞంలో ఎన్ఆర్ఐలు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన మన ఊరు ? మన బడి కార్యక్రమం అమలు చేస్తున్నట్లు కేటీఆర్ వివరించారు. న్యూజెర్సీలోని ఎడిషన్ టౌన్ షిప్‌లో మన ఊరు - మన బడి ఎన్ఆర్ఐ పోర్టల్‌ను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చేపట్టిన విద్యా యజ్ఞానికి తెలంగాణ ప్రవాసులు భారీగా విరాళాలు ప్రకటించారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, వాటి రూపురేఖలను మార్చేందుకు సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని తెలిపారు. అది నిజానికి మన ఊరు ? మన బడి కార్యక్రమం కాదు.. విద్యా యజ్ఞం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ యజ్ఞంలో భాగంగా 26 వేల ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందు కోసం రూ. 7,300 కోట్లు కేటాయించారని తెలిపారు. ఎన్ఆర్ఐలు కూడా తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కేటీఆర్ కోరారు.

21 ఏండ్ల క్రితం ఏర్పడ్డ ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఆ రాష్ట్రాలు ఇంకా కుదుటపడలేదు. కానీ ఏడున్నరేండ్లలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. 2014లో తెలంగాణ తలసరి ఆదాయం రూ. లక్షా 24 వేలు ఉంటే.. ఏడేండ్ల తర్వాత రూ. 2 లక్షల 78 వేలకు పెరిగిం దన్నారు. జీఎస్‌డీపీ 2014లో రూ. 4.9 లక్షల కోట్లు కాగా, ప్రస్తుతం రూ. 11.54 లక్షల కోట్లకు చేరిందన్నారు. కేంద్రం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా.. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో పురోగతి సాధించింది. భౌగోళికంగా అతి పెద్ద 11వ రాష్ట్రం తెలంగాణ. జనాభా ప రంగా 12వ రాష్ట్రం. దేశానికి ఆదాయం సమకూరుస్తున్న అతి పెద్ద రాష్ట్రాల్లో తెలం గాణ 4వ రాష్ట్రంగా ఉందని ఆర్బీఐ నివేదిక లో వెల్లడైందన్నారు. ఏడున్నరేండ్ల తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతోం దన్నారు. తాను చెప్పేవన్నీ సొంత గణాంకా లు కాదు..మోదీ గణాంకాలు అని స్పష్టం చేశారు.

నెక్లెస్‌రోడ్‌లో అట్టహాసంగా సమ్మర్ కార్నివాల్ ప్రారంభం

హైదరాబాద్, మార్చి 26:హుస్సేన్ సాగర్ తీరాన నెక్లెస్ రోడ్ లోని థ్రిల్ సిటీ థీమ్ పార్క్ లో శుక్రవారం రాత్రి సమ్మర్ కార్నివాల్ ఎంతో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు వేలాదిగా తరలిరావడంతో థ్రిల్ సిటీ సందడిగా మారింది. థ్రిల్ సిటీ ప్రారంభించి 6 నెలలు పూర్తయిన సందర్భంగా నిర్వాహకులు భారీగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ కేక్ కట్ చేసిన అనంతరం థ్రిల్ సిటీ సమ్మర్ కార్నివాల్ లోగో, ఆన్ లైన్ బుకింగ్ వెబ్ సైట్ (చిచిచి.ఊఖీఏఒ.అమిజ) ను ప్రారంభిం చారు. అదేవిధంగా థ్రిల్ సిటీకి వచ్చే వారికి అందజేసే లక్కీ కూపన్ ను కూడా మంత్రి విడుదల చేశారు. ఈనెల 25వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు సమ్మర్ కార్నివాల్ ను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు మంత్రికి వివరించారు.

సమ్మర్ కార్నివాల్ సందర్భంగా చిన్నారులకు రూ.699, పెద్దలకు రూ.999 లకే థ్రిల్ సిటీ లోపలికి ప్రవేశంతో పాటు అన్ని రైడ్ లను ఉచితంగా అనుమతించనున్నట్లు చెప్పారు. నిత్యం వివిధ రకాల పని వత్తిడులకు గురవుతూ మానసిక ప్రశాంతత కోరుకునే వారికి, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపేందుకు అనువుగా ప్రపంచ స్థాయి గేమింగ్, వినోద సౌకర్యాలతో థ్రిల్ సిటీ థీమ్ పార్క్ ను నిర్మించడం జరిగిందని చెప్పారు. అన్ని వయసుల వారిని ఆకర్షించేలా రైడింగ్ మాన్ స్టర్ థియేటర్, స్పాష్ కోస్టర్. ఫ్లైట్ సిమ్యులేటర్లు, స్కోడా కార్ సిమ్యులేటర్, విర్చువల్ రియాలిటీ గేమ్స్, ఫన్ హౌస్, క్రికెట్ సిమ్యులేటర్, బౌలింగ్ అల్లే, బంపర్ కార్లు, ఫుట్‌సాల్, మ్యాజిక్ ట్రైన్, హార్స్ రంగులరాట్నం, ఇలా అనేకమైన గేమింగ్ జోన్, ఫుడ్ కోర్ట్ ఈ థ్రిల్ సిటీ థీమ్ పార్క్ లోని ప్రత్యేకతలు అని నిర్వాహకులు మంత్రి శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు రజనీకాంత్, అనిల్, బాలరాజ్, అబ్రహం, హిమాన్షు, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి : మంత్రి తలసాని

హైదరాబాద్, మార్చి 26:రాష్ట్రంలోని ప్రతి దళితుడు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతోనే దళిత బంధు పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఏర్పాటు చేసిన దళిత బంధు లబ్ధిదారుల అవగాహన సదస్సులో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు దాటినా దళితులు అభివృద్ధికి నోచుకోలేదని తలసాని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులను అత్యున్నత స్థాయికి చేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. దళిత బంధు కింద ఒక్కొక్కరికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయా రంగాలలో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.

మొదటి దశలో ఒక్కో నియోజకవర్గ పరిధిలో 100 మందికి దళితబంధును ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు. రెండో విడతలో ఒక్కో నియోజకవర్గ పరిధి లో 1500 మందికి ఈ కార్యక్రమం వర్తిస్తుందని తలసాని స్పష్టం చేశారు. ఇంతటి సాహసోపేత కార్యక్రమం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉద్ఘాటించారు.

ఉగాది తర్వాత ఉద్యమమే.. కేసీఆరే రైతులకు రక్షణ కవచం : మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 26: వడ్లు కొనాల్సిన బాధ్యతల నుంచి కేంద్రం తప్పించుకోవాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నూకలు తినాలన్న వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఎగుమతులను పెంచుకునే ప్రయత్నాలను కేంద్రం చేయడం లేదని ఆక్షేపించారు. సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. ఉగాది తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, కేసీఆరే రైతులకు రక్షణ కవచం అని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల ఉసురుపోసుకున్న సర్కార్లు నిలవలేకపోయానని తెలిపారు. కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ ఉన్నంత వరకు తెలంగాణ రైతులు భయపడాల్సిన అవసరం లేదని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు.

తెలంగాణ భవన్‌లో మంత్రులు ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి మంత్రి నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణను అవమానించిన, అవహేళన చేసిన ఎందరో రాజకీయ భవిష్యత్ లేకుండా పోయారు. చరిత్రపుటల్లో కప్పివేయబడ్డారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎటువంటి సహకారం లేదన్నారు. దశాబ్దాల పెండింగ్ ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేశామని తెలిపారు. గోదావరి, కృష్ణా జలాలతో రైతుల కాళ్లు కడుగుతున్నామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని గుర్తించి, ఈ రంగం మీద దృష్టి సారించారని తెలిపారు.

పండిన పంటలు కొనే బాధ్యత కేంద్రానిదే..

ఈ దేశంలో పండించిన వ్యవసాయ పంటలను కొనే బాధ్యత కేంద్రానిదే అని నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు చెప్పినా లేకి మాటలు మాట్లాడుతున్నారు. హుందాతనం ప్రదర్శించట్లేదు. చచ్చేవరకు కేంద్ర మంత్రి పదవిలోనే ఉంటావా? అని కిషన్ రెడ్డి ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ రైతులకు అన్యాయం జరుగుతుందని నీ ఆత్మ చెప్పట్లేదా? తెలంగాణలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో వడ్లు తీసుకోవాలని కేంద్రానికి ఎందుకు చెప్పడం లేదు. మా వినతిపత్రాలను కనీసం చదవకుండా.. తెలంగాణపై విషం కక్కుతారు. యజమాని బానినతో మాట్లాడినట్లు కేంద్రం వ్యవహారం ఉందన్నారు.

కాలానుగుణంగా కేంద్రం మారడం లేదు..

యూపీఏ హయాంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీ.. ధాన్యం సేకరణ విషయంలో కేంద్రం సహకరించడం లేదని వ్యాఖ్యానించారని మంత్రి గుర్తు చేశారు. ఈ రోజు కేంద్రం మళ్లీ అదేవిధంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కాలానుగుణంగా కేంద్రం మారడం లేదు.. రైతుల సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. ఇథనాల్ తయారీ వైపు ఎందుకు దృష్టి సారించడం లేదు.. గతంలో మీరే దానికి జై కొట్టారని నిరంజన్ రెడ్డి తెలిపారు.

తెలంగాణ బదులు తీర్చుకుంటుంది.. ఏప్రిల్ 1 వరకు తీర్మానాలు

తెలంగాణ ప్రజల కోసం మేం ఎన్ని అవమానాలైన భరిస్తాం.. కానీ సమయం వచ్చినప్పుడు తెలంగాణ బదులు తీర్చుకుంటుందని మంత్రి నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. కేంద్రం తీరు అత్యంత అవమానకరంగా ఉంది.. ఇంత పెద్ద భారతదేశంలో రాష్ట్రాలతో కేంద్రం అనుసరించే తీరు బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 వరకు అన్ని గ్రామపంచాయతీలు, మండలాలు, జడ్పీలలో కేంద్రం వడ్లు కొనాలని తీర్మానాలు చేసి ప్రధానికి పంపుతామని మంత్రి తెలిపారు.

వరల్డ్ టాప్ ఫార్మా కంపెనీల అధిపతులతో కేటీఆర్ భేటీ..

హైదరాబాద్, మార్చి 26:లైఫ్‌సైన్సెస్ రంగంలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి కేటీఆర్ అమెరికాలో పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా ప్రపంచంలోనే టాప్ ఫార్మా కంపెనీలై ఫైజర్, జాన్సన్ అండ్ జాన్సన్ (జేఅండ్‌జే), జీఎస్‌కే అధిపతులతో ఇవ్వాల (శనివారం) ఆయన సమావేశమయ్యారు. మొదట ఫైజర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, చైర్మన్ డాక్టర్ ఆల్బర్ట్ బౌర్లా, కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ గ్లోబల్ సప్లై ఆఫీసర్ మైక్ మెక్‌డెర్మాట్‌తో చర్చలు జరిపారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్‌రంగం పురోగతిని వివరించారు. అలాగే, ఇండియాలో హెల్త్‌కేర్, ఫార్యాస్యూటికల్ రంగానికి సంబంధించి ఫైజర్ కంపెనీ వ్యూహాలు, ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఫైజర్ కంపెనీ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఉవే స్కోన్‌బెక్‌తో కూడా సమావేశమయ్యారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ రంగంలో హైదరాబాద్ ఎకోసిస్టంను తెలియజేసేందుకు మంత్రి కేటీఆర్, జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మథాయ్ మామెన్‌తో సమావేశమయ్యారు. అనంతరం మరో అతిపెద్ద ఫార్మా కంపెనీ అయిన గ్లాక్సో స్మిత్‌క్లైన్ (జీఎస్‌కే) చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఆగం ఉపాధ్యాయ్‌తో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో టెక్నాలజీ, డిజిటల్ ఇన్నోవేషన్ సామర్థ్యాలను వివరించారు. మంత్రి వారితో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన తన విజన్‌ని పంచుకున్నారు. హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడంలో సహాయపడే సాధ్యమైన మార్గాలు, కార్యక్రమాలపై సూచనలను కోరారు.

ఫిబ్రవరి 2023లో హైదరాబాద్‌లో జరగనున్న 20వ బయో ఏషియా కన్వెన్షన్‌లో పాల్గొనాల్సిందిగా వారిని ఆహ్వానించారు. కాగా, మంత్రి కేటీఆర్ ప్రజెంటేషన్‌తోపాటు ఇన్నోవేషన్‌పై దృష్టి సారించి లైఫ్ సైన్సెస్ రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఫార్మా కంపెనీల అధిపతులు మెచ్చుకున్నారు. ఈ సమావేశాల్లో మంత్రి కేటీఆర్‌తోపాటు పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శ్రీ శక్తి ఎం. నాగప్పన్ పాల్గొన్నారు.

బండ్లగూడ రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్లను పరిశీలించిన సీఎస్

హైదరాబాద్, మార్చి 26:నాగోల్ బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ పరిశీలించారు. స్పెషల్ సీఎస్‌లు అర్వింద్ కుమార్, సునీల్ శర్మ, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్, మున్సిపల్ శాఖ డైరెక్టర్లు సత్యనారాయణ, ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, మేడ్చల్ కలెక్టర్ హరీశ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే స్వగృహ ప్లాట్లలో నివాసం ఉన్న వారితోనూ సీఎస్ మాట్లాడారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బండ్లగూడ, పోచారం స్వగృహ ప్లాట్ల సముదాయంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, ఎస్‌టీపీ, క్లబ్ నిర్మాణానికి చర్యలు చేపడుతామని, పెండింగ్ సమస్యలపై వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్లలో పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిశీలనకై సీఎస్ స్థాయిలో తాను స్వయంగా వచ్చానని, రాష్ట్రంలో ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉన్నందున సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉద్యోగస్తులకు, అన్ని వర్గాలకు ప్లాట్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామన్నారు. మొదట దరఖాస్తు చేసిన వారికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

పుతిన్‌తో మాట్లాడిన అనంతరం రష్యా రక్షణ మంత్రికి గుండెపోటు: ఉక్రెయిన్ మంత్రి

కీవ్, మార్చి 26:: రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడిన తర్వాత ఆ దేశ రక్షణ మంత్రి సెర్గీ షోయిగుకు గుండెపోటు వచ్చిందని ఉక్రెయిన్ మంత్రి అంటోన్ గెరాష్చెంకో ఆరోపించారు. ఉక్రెయిన్‌పై చేపట్టిన ప్రత్యేక సైనిక చర్యలో వైఫల్యంపై పుతిన్ ఆగ్రహం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ వైఫల్యానికి ఆయనే కారణమంటూ పుతిన్ మండిపడటంతో యుద్ధానికి సూత్రధారి అయిన రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగుకు గుండెపోటు వచ్చిందని ఉక్రెయిన్ మంత్రి అంటోన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో పేర్కొన్నారు. అందుకే ఆయన మార్చి 11 నుంచి బహిరంగంగా కనిపించలేదన్నారు.

మరోవైపు రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు కొన్ని రోజులుగా కనిపించకపోవడంతో పలు ఊహాగానాలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌పై యుద్ధంలో వైఫల్యం, కీలక నగరాలైన ఖర్కీవ్, కీవ్‌ను రష్యా సైన్యం స్వాధీనం చేసుకోలేకపోవడంపై పుతిన్ ఆయనను శిక్షించినట్లు వదంతులు వచ్చాయి. దీంతో రష్యా ప్రతినిధి దీనిపై స్పందించారు. ఉక్రెయిన్‌పై ప్రత్యేక సైనిక ఆపరేషన్ వల్ల రక్షణ మంత్రి బిజీగా ఉన్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో మార్చి 24న రష్యా రక్షణ మంత్రి టీవీలో కనిపించారు. ఉక్రెయిన్ యుద్ధంపై అధ్యక్షుడు పుతిన్, జాతీయ భద్రతా మండలికి ఆయన టీవీ కాన్ఫరెన్స్ ద్వారా వివరిస్తున్నట్లుగా అందులో ఉన్నది. అయితే ఆయన ఎలాంటి ప్రసంగం చేయలేదు. దీంతో ఇది పాత వీడియోనా అన్న అనుమానాలను కొన్ని మీడియా సంస్థలు వ్యక్తం చేశాయి.

రక్తంలో గరళ మైక్రో, నానో ప్లాస్టిక్ అవశేషాలు

('ఎన్విరాన్‌మెంటల్ ఇంటర్నేషనల్' జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధనా వ్యాసం ఆధారంగా).

ఎవరెస్టు శిఖరం నుంచి సాగర పాతాళ గర్భం వరకు పర్యావరణంలో దాదాపు 5 బిలియన్ టన్నులు కలుషిత ప్లాస్టిక్ చేరి భూగోళాన్ని ప్లాస్టిక్ చెత్తబుట్టగా మార్చుతున్నది. గాలి, నీరు, మట్టి, ఆహార శృంఖలంలో తేలికగా మైక్రో/నానో ప్లాస్టిక్స్ వ్యాపించడం జరిగి పోతున్నది. మానవ రక్తంలోనే కాకుండా శరీరంలోని అన్ని అవయవ భాగాల్లో ప్రమాదకర(0.0007యంయం సైజ్ కలిగిన) మైక్రో, నానో ప్లాస్టిక్ కాలుష్య అవశేషాలు కనిపించాయనే కఠిన వాస్తవాన్ని తొలిసారిగా డచ్ పరిశోధక బృందం బహిర్గతపరిచింది. 'ఎన్విరాన్‌మెంటల్ ఇంటర్నేషనల్' జర్నల్‌లో ప్రచురించిన వ్యాసం ఆధారంగా మైక్రోప్లాస్టిక్ కాలుష్యాలు రక్తం ద్వారా అన్ని శరీర అవయవాలకు చేరి నిలువ ఉంటూనే కణజాలాన్ని నాశనం చేస్తూ మిలియన్ల జనుల అకాల మరణాలకు కారణం అవుతున్నాయని తేల్చారు. మానవ శరీర బరువులో 6-7 శాతం మాత్రమే రక్తం బరువు ఉంటుంది. పీల్చే గాలి, త్రాగే నీరు, తినే ఆహారం ద్వారా చేరిన మైక్రోప్లాస్టిక్ కణాలు గర్భంలో పెరుగుతున్న శిశువు, గర్భస్థ మావిలోనే కాకుండా చిన్నారుల నుంచి పెద్దల మలంలోకి కూడా ప్రవేశించాయని వివరించారు. పరిశోధన బృందం సేకరించిన 22 అజ్ఞాత వ్యక్తుల రక్త నమూనాల్లో 17 మంది (దాదాపు 77 శాతం మందిలో) ఆరోగ్యవంతులలో ప్లాస్టిక్ కణాలను గమనించారు. వస్త్రాలు/శీతలపానీయాల్లో వాడే పిఈటి (పాలీఇథిలిన్ టెర్‌థాలేట్) ప్లాస్టిక్ 50 శాతం, ఆహార ప్లాకెట్లు/వాహన భాగాలు/కార్పెట్లలో ఉండే పాలిస్టయరిన్ ప్లాస్టిక్ 30 శాతం, ప్లాస్టిక్ బ్యాగ్స్ ద్వారా పాలీఇథిలిన్ లాంటివి 20 శాతం వరకు శరీరంలో కనుగొనడం భయాన్ని కలిగిస్తున్నది. పరీక్షించిన నమూనాల్లో సగటున ఒక మిల్లీలీటరు రక్తంలో 1.6 మైక్రోగ్రామ్‌ల ప్లాస్టిక్ ఉందని, గరిష్టంగా 7 మైక్రోగ్రామ్‌ల వరకు గాఢత కనిపించినట్లు తెలిపారు. పెద్దలతో పోల్చితే ప్లాస్టిక్ బాటిల్స్‌తో పాలు త్రాగే పిల్లల్లో 10 రెట్లు అధికంగా మైక్రోప్లాస్టిక్స్ కనిపించడం ఆశ్చర్యాన్ని, ఆవేదనను కలిగిస్తున్నది. పరీక్షించిన కొన్ని నమూనాల్లో 2 లేదా 3 రకాల ప్లాస్టిక్ అవశేషాలు బయట పడ్డాయి. ప్లాస్టిక్ పూత కలిగిన కాఫీ కప్పులు, ప్లాస్టిక్ ఫేస్ మాస్కులు కూడా మైక్రో ప్లాస్టిక్ కాలుష్యానికి కారణం అవుతున్నాయి.

2040 వరకు ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ ఉత్పత్తులు రెట్టింపు కానున్న నేపథ్యంలో మైక్రోప్లాస్టిక్స్, నానో ప్లాస్టిక్స్ శరీర కణజాలాన్ని ఏ విధంగా విషతుల్యం చేస్తుందో తెలుసుకోవడానికి లోతైన పరిశోధనలు చేయాల్సి ఉంటుంది. గర్భంలోని పిండాలు, నవజాత శిశువులు, వ్యాధినిరోధక వ్యవస్థలు కూడా ప్రభావితం అవుతాయని తేల్చారు. ఎర్ర రక్తకణాల ఉపరితల పొరలపై చేరిన మైక్రో ప్లాస్టిక్స్ ఆక్సీజన్ సరఫరాను తగ్గించే అవకాశం ఉంటుంది. మైక్రోప్లాస్టిక్స్ కాలుష్య కణాలు గర్భిణి పిండంలోనే కాకుండా గుండె, ఊపిరితిత్తులు, ఇతర అవయవాలకు కూడా చేరడం గమనించారు. గరళ మైక్రో/నానో ప్లాస్టిక్స్ వల్ల కణజాల క్రియాశీలత తగ్గిపోతూ కాలేయం, మూత్రపిండాలు, గుండె, మెదడు, నాడీమండల వ్యవస్థ, ప్రత్యుత్పత్తి వ్యవస్థలు ప్రభావితం అవుతాయని వివరిస్తున్నారు. మైక్రోప్లాస్టిక్ కాలుష్య తీవ్రత సముద్ర జీవరాసులపై అధికంగా ఉంటుంది. మైక్రోప్లాస్టిక్ కాలుషితాలను వాతావరణం నుంచి తొలగించడం అసాధ్యమని నిర్ధారిస్తున్న తరుణంలో ప్లాస్టిక్ కాలుష్యం జరుగకుండా జాగ్రత్త పడడం ఉత్తమమని సలహా ఇస్తున్నారు. వ్యక్తిగతంగా ఇంట్లో వాడుకునే టూత్ పేస్ట్, లిప్ బామ్, పచ్చ బొట్లు ఇంక్, దంత పాలిమర్ల ద్వారా కూడా మైక్రో/నానో ప్లాస్టిక్ గరళం శరీరంలోకి ప్రవేశిస్తున్నదని గమనిద్దాం.

గాలి, నేల, నీటిలో విశ్వవ్యాప్తమైన ప్రమాదకర ప్లాస్టిక్ నేడు రక్తంలోకి కూడా ప్రవేశించడం జరిగిన క్రమంలో విశ్వ మానవాళి ఇప్పటికైనా ప్లాస్టిక్ ఉత్పత్తి, వాడకాలను తగ్గించేందుకు ప్రతిన బూనుదాం, ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని నిర్మించుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఏపీ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్!

అమరావతి, మార్చి 26:ఏపీ కేబినెట్ విస్తరణకు రంగం సిద్ధమవుతోంది. ఈ విషయంపై ఇప్పటికే సీఎం జగన్ సంకేతాలు ఇచ్చారు. అయితే, తాజాగా ఏపీ మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి జగన్ ముహూర్తం ఫిక్స్ చేశారని ప్రచారం సాగుతోంది. అన్నీ అనుకూలిస్తే ఏప్రిల్ 11న కొత్త మంత్రులు ప్రమాణం చేస్తారు అని తెలుస్తోంది. బడ్జెట్ సెషన్ కూడా ముగియడంతో జగన్ మంత్రి వర్గం కూర్పు మీద పూర్తి స్థాయిలో దృష్టి పెట్టారని సమాచారం. కొత్త మంత్రుల ఎంపిక విషయంలో ఏ విధమైన పొరపాట్లూ లేకుండా రాజకీయంగా ప్రాంతీయంగా సామాజికవర్గ పరంగా కూడా పూర్తి స్థాయిలో ఒకటికి పదిసార్లు సమీక్షించుకుని మరీ కొత్త మంత్రులను ఎంపిక చేస్తారు అని తెలుస్తోంది.

మరోవైపు మంత్రి పదవులపై ఆశావహులు పెద్ద సంఖ్యలో ఉండడంతో ఎంపిక సీఎంకు కత్తి మీద సాము వ్యవహారమే అని అంటున్నారు. ఎవరికి పదవి ఇచ్చిన ఎవరిని తప్పించినా అది తీవ్రమైన అసంతృప్తికి దారితీస్తుంది. అందువల్ల ఆచి తూచి ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని అంటున్నారు. ఇక ఆశావహులను ఆయన పిలిపించుకుని మాట్లాడి ఏ కారణం చేసిన మంత్రి పదవులు ఇవ్వలేకపోతున్నామో తెలియచేస్తారని అంటున్నారు. ఇక, మంత్రి పదవి దక్కని వారికి పార్టీ కీలక బాధ్యతలు అప్పగించి.. అసంతృప్తి లేకుండా సీఎం జగన్ జాగ్రత్తలు తీసుకుంటున్నారని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో ఇద్దరు, ముగ్గురు మినహా దాదాపు అందరూ మంత్రి పదవులను కోల్పోనున్నారని తెలుస్తోంది. ఇందు సంబంధించి కూడా ఇప్పటికే జగన్ వారికి సంకేతాలు ఇచ్చారని సమాచారం.

వరుసగా కూర్చున్న ఐదుగురు నేతలు- వైరల్‌గా ఫొటో - ఆ క్రెడిట్ నాదే -స్మృతి ఇరానీ



న్యూఢిల్లీ, మార్చి 26:నిన్న యూపీ సీఎంగా యోగి ఆదిత్యనాథ్ వరుసగా రెండోసారి పదవీ ప్రమాణం చేశారు. కాగా ఈ వేడుకకి బీజేపీ జాతీయ కార్యవర్గానికి చెందిన కీలక నేతలంతా క్యూ కట్టారు. ప్రధాని మోడీతో సహా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం, రక్షణ, రహదారుల శాఖ మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు కూడా ఈ వేడుకకు హాజరైన సంగతి తెలిసిందే. ఇదంతా బాగానే ఉన్నా.. ఈ ఐదుగురు నేతలు వరుసగా కూర్చున్న ఫొటోను అదే పార్టీకి చెందిన ఓ కీలక నేత, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ క్లిక్ మనిపించారు. వివిధ ప్రాంతాల నుంచి తొలి తరం నేతలుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఈ ఐదుగురిలో మోదీ మినహా మిగిలిన నలుగురూ బీజేపీ జాతీయ అధ్యక్షులుగా పనిచేసిన వారే. వారిలో జేపీ నడ్డా ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఇదే అంశాన్ని తెలియజేస్తూ శనివారం నాటి సంచికల్లో పలు పత్రికలు ఈ ఫొటోను హైలెట్ చేస్తూ కథనాలు రాశాయి. అయితే ఆ ఫొటోను మాత్రం ఏఎన్ఐ తీసినట్లుగా ఆయా పత్రికలు చెప్పాయి. యోగి ప్రమాణ స్వీకారంలో బిజీగా ఉన్నా.. ఈ ఆసక్తికరమైన దృశ్యాన్ని తన మొబైల్‌లో చిత్రీకరించిన స్మృతి ఇరానీ.. ఆ తర్వాత దానిని అంతగా పట్టించుకోలేదు. అయితే తీరా శనివారం ఉదయం పత్రికలు చూసిన స్మృతి ఈ ఫొటో కింద సోర్స్‌ను చూసి షాక్ తిన్నారట. అరెరే.. ఫొటో నేను తీస్తే క్రెడిట్ ఏఎన్ఐ ఖాతాలో పడిపోయిందే అని ఆమె బాధపడ్డారు. ఇదే విషయాన్ని ఆమె తన ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు.

కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయానికి- గోమాతని బహుకరించిన ఎమ్మెల్యే 'రోజా'

అమరావతి, మార్చి 26:చిత్తూరు జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయాన్ని సందర్శించారు వైసీపీ ఎమ్మెల్యే రోజా. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి ఓ గోమాతను కూడా బహుకరించారు. అనంతరం ఆలయానికి వెనుకభాగంలో ఉన్న నక్షత్ర వనంలో తన జన్మనక్షత్రం పేరు మీద ఉన్న వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు రోజా ట్వీట్ చేశారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా ఆమె పంచుకున్నారు. కాగా, ఆలయ మర్యాదలను అనుసరించి రోజాకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులకు మొబైల్ పోర్టల్

హైదరాబాద్, మార్చి 26: రాష్ట్రంలో విద్యుత్ వినియోగ దారుల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ఒక ప్రత్యేక యాప్ లను ప్రారంభించనుంది. ఇప్పటి వరకూ ఇప్పటి వరకూ విద్యుత్ సరఫరాలో సమస్యలు, ఇతర వాటిని పరిష్కరించడానికి వినియోగ దారులు కన్సూమర్ గ్రీవెన్స్ సెల్ కు ఫిర్యాదు చేస్తున్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం అవుతోందని వినియోగ దారుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. దీంతో విద్యుత్ వినియోగ దారుల నుంచి మరింత సులభతరమైన పద్ధతిలో ఫిర్యాదులను స్వీకరించడానికి వెబ్, మొబైల్ ఆదారిత పోర్టల్ ను అధికారులు అమలులోకి తీసుకు రానున్నారు. ఈ నెల 28న రెడ్ హిల్స్ లోని సింగరేణి భవన్ లో ఈ సరికొత్త పోర్టల్ ను ప్రారంభించనున్నట్టు తెలంగాణ స్టేట్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (టీఎస్ఈఆర్ సి) కార్యదర్శి డా. ఉమాకాంత పాండ ఒక ప్రకటనలో తెలిపారు.

గత ఏడు సంవత్సరాలలో మారిన భారత పౌర విమానయాన రంగం ముఖచిత్రం:శ్రీ సింధియా

న్యూఢిల్లీ, మార్చి 26:విమానయాన రంగంలోని భాగస్వాములందరితో ప్రభుత్వం నిర్మాణాత్మక సహకారిగా ఉంటుందని , దేశంలో పౌర విమానయాన అభివృద్ధి కోసం వారితో కలిసి పనిచేస్తుందని పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎమ్. సింధియా అన్నారు.ఈ రోజు హైదరాబాద్ లోని బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా -2022 ను లాంఛనంగా ప్రారంభించిన ఆయన, " స్కోర్ టేబుల్స్ ను మేము విశ్వసించడం లేదు, విమానయాన రంగ విజయాన్ని, దేశం విజయాన్ని నిర్ధారించడానికి మా మంత్రిత్వ శాఖ రౌండ్ టేబుల్స్ ను విశ్వసిస్తోంది" అని చెప్పారు.

వాణిజ్య, సాధారణ , వ్యాపార విమానయానం కోసం ఆసియాలో అతిపెద్ద ఈవెంట్ అయిన వింగ్స్ ఇండియా 2022, 'ఎనిటతిజీఏ75: న్యూ హారిజన్ ఫర్ ఏవియేషన్ ఇండస్ట్రీ' అనే ప్రధాన ఇతివృత్తంతో జరుగుతోంది. నిన్న ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ,ఫిక్కీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

ప్రారంభ సమావేశం లో ఫ్రెంచ్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ ట్రాన్స్ పోర్ట్ జీన్ బాప్టిస్ట్ జెబ్బరి, ఫ్రాన్స్ ఎకలాజికల్ ట్రాన్సిషన్ మంత్రి గంప్సంగ్ ముయోంగ్మానీ, లావోస్ పబ్లిక్ వర్క్స్ అన్ దరవ్యోల్బణానికి ట్రాన్స్ పోర్ట్ వైస్ మినిస్టర్ ప్రేమ్ బహదూర్ అలీ, తెలంగాణ గవర్నర్ , పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళ సై సౌందర రాజన్, హర్యానా డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ దుష్యంత్ చౌతాలా , అరుణాచల్ ప్రదేశ్ పౌర విమాన యాన మంత్రి శ్రీ నకప్ నలో , కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి శ్రీ రాజీవ్ బన్సల్, భారత విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ సంజీవ్ కుమార్, ఎం ఓ సి ఏ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఉషా పాధి, ఫిక్కీ సివిల్ ఏవియేషన్ కమిటీ అధ్యక్షుడు, ఎయిర్ బస్ గ్రూప్ అధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రేమీ మైలార్డ్ వేదికను అలంకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వానికి , వివిధ రాష్ట్రప్రభుత్వాలకు చెందిన సీనియర్ అధికారులు, విమాన యాన రంగానికి చెందిన వివిధ కంపెనీల సీఈఓలు, ఇతర భాగ స్వాములు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ సింధియా మాట్లాడుతూ, భారతీయ విమానయాన రంగం ఈ మహమ్మారి కాలంలో ఎన్నో ఇబ్బందులను కష్టాలను ఎదుర్కొందని, అయినా వాటిని అధిగమించి మరింత బలంగా, దృఢంగా, నవాళ్లను ఎదుర్కొనేందుకు, అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు.ఈ రంగం స్థితిస్థాపకతను కనబరిచిందని, వచ్చే సంవత్సరం నాటికి, కోవిడ్ కు ముందు నాటి దేశీయ ప్రయాణీకుల సంఖ్యను అధిగమిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో అంతర్జాతీయ విమానాలు పూర్తిగా పునఃప్రారంభం కాబోతున్నాయని, భారతదేశం నుండి అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతుందని చెప్పారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75వ సంవత్సరంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ వేళ వింగ్స్ ఇండియా -2022 నిర్వహణ ఒక గుణాత్మక క్షణం అని శ్రీ సింధియా అన్నారు. గౌరవ ప్రధాన మంత్రి ఇచ్చిన గతి శక్తి అజెండా, భారత దేశాన్ని సంవత్సరాల పాటు ముందుకు తీసుకెళుతుందని ఆయన అన్నారు. దేశానికి శక్తి ని ఇవ్వడానికి.భారత ప్రభుత్వంలోని వివిధ శాఖలు ఒకే గొడుగు కింద ఏకమయ్యాయని అన్నారు.

భారతదేశం 75 నుండి 100 సంవత్సరాల వైపు పురోగమిస్తున్న వేళ.దృక్పథం మారినందున మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఎక్కువ దృష్టి సారించడంతో కొత్త శక్తిగా ఆవిర్భవిస్తుందని అన్నారు. మౌలిక సదుపాయాల నిర్మాణం కేవలం ఆర్థిక కేంద్రాల కే పరిమితం కాకుండా దేశంలోని అన్ని ప్రాంతాలలో ప్రతి ఒక్కరికీ క ల్పించడం జరుగుతోందని ఆయన అన్నారు. దేశాభివృద్ధిలో పౌర విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి తెలిపారు.

ఈ రంగం ఆర్థిక గుణకం 3.1, ఉపాధి గుణకం 6.1 అని ఆయన చెప్పారు. పౌర విమానయాన రంగంలో ఒక రూపాయి పెట్టుబడి దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థకు రూ. 3.1 జోడిస్తుందని, ప్రతి ఒక్కరికి ప్రత్యక్ష ఉపాధి కోసం 6.1 పరోక్ష ఉద్యోగాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఉపాధి, ఉత్పాదక రంగాలలో పౌర విమాన యాన రంగం ఒకటని ఆయన అన్నారు.

గత ఏడు సంవత్సరాలలో భారత పౌర విమాన యాన రంగం లో మార్పు గురించి శ్రీ సింధియా ప్రస్తావిస్తూ, భారత దేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పౌర విమాన యాన మార్కెట్ అని అన్నారు.

2013-14లో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి దాదాపు 140కి (హెలిపోర్ట్స్, వాటర్ డోమ్ లతో సహా) పెరగడంతో ఈ రంగంలో స్పెక్ట్రమ్ అంతటా విస్తరణ జరిగింది. 2024-25 నాటికి ఈ సంఖ్య 220కి చేరుకునే అవకాశం ఉంది. అప్పుడు దేశంలో 400 విమానాలు ఉండగా ఈ సంఖ్య ఏడు సంవత్సరాలలో 710 కి పెరిగింది.ప్రతి సంవత్సరం 100 కి పైగా విమానాలు చేరాలని ఉద్దేశించారు. లాస్ట్ మైల్ కనెక్టివిటీని కల్పించడం ద్వారా ప్రాంతీయ కనెక్టివిటీ అనేది ప్రభుత్వం దృష్టి అని ఆయన చెప్పారు. ఉడాన్ ప్రతి ఒక్క పౌరుడిని అనుసంధానించి, సామాన్యుడికి విమానాలను అందుబాటులోకి తెచ్చే మిషన్ అని మంత్రి అన్నారు. "హవాయి చప్పల్ పెహేనే వాలా భీ హవాయి జహాజ్ మెయిన్ ఉడ్ పాయే" అని ఆయన అన్నారు.

ఉడాన్ ప థకం కోసం గౌరవ ప్రధాన మంత్రి దార్శనిక త శ్రీను ప్రస్తావిస్తూ, ఈ పథకం కింద 409 కు పైగా మార్గాలను గుర్తించామ ని, 1.75 లక్షలకు పైగా విమాన ప్రయాణాలు జరిగాయని, 91 లక్షల మందికి పైగా ప్రయాణికులకు ప్రయోజనం కలిగిందని ఆయన అన్నారు.

పౌర విమానయాన పర్యావరణ వ్యవస్థలో కార్గో, ఎంఆర్ఓలు, ఎఫ్బిఓలు, గ్రౌండ్ హ్యాండ్లర్లు, డ్రోన్లు వంటి ఇతర భాగాలు ఉన్నాయని, వీటన్నింటికీ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

ఎమ్ ఆర్ వోల కోసం కొత్త పాలసీని ప్రకటించారు. మరిన్ని శిక్షణా కేంద్రాలు జోడించబడుతున్నాయి, తద్వారా భారతీయ పైలట్లు దేశంలోనే శిక్షణ పొందుతారు. భారతీయ పైలట్లలో 15% మంది మహిళలు ఉన్నారని, ఇది ప్రపంచ సగటు కంటే మూడు రెట్లు ఎక్కువ అని ఆయన తెలియజేశారు.

డ్రోన్ల కోసం, కొత్త విధానాన్ని , పిఎల్ఐ పథకాన్ని ప్రారంభించామని , తద్వారా భారతదేశాన్ని ఈ రంగంలో ప్రపంచ నాయకత్వ స్థాయికి మార్చాలనే ప్రధాన మంత్రి దార్శనికత సాకారం అవుతుందని చెప్పారు. కొత్త హెలికాప్టర్ విధానాన్ని కూడా ప్రకటించినట్లు మంత్రి తెలిపారు.

పౌర విమానయాన శాఖ కార్యదర్శి శ్రీ రాజీవ్ బన్సాల్ మాట్లాడుతూ, భారతదేశ ఉడాన్ పథకం టైర్ 3 , 4 నగరాలకు చేరుకుంటోందని, ఇది పెద్ద సంఖ్యలో భారతీయులు ప్రయాణానికి గగనతలంలోకి రావడానికి దోహదపడుతుందని తెలియజేశారు.

చిన్న విమానాల ఉప పథకాన్ని కూడా మంత్రి ప్రారంభించారు. చిన్న విమానాల (సీప్లేన్లతో సహా) ద్వారా కార్యకలాపాలపై ఒక నిర్దిష్ట దృష్టితో వృద్ధి-ఆధారిత ఫ్రేమ్ వర్క్ ను సృష్టించడం ద్వారా ప్రాంతీయ వైమానిక కనెక్టివిటీని సులభతరం చేయడం ,ఉత్తేజపరచడం దీని ప్రాథమిక లక్ష్యం. రాష్ట్రాలు, విమానయాన సంస్థలు, విమానాశ్రయ ఆపరేటర్లు ,విధాన రూపకర్తలు వంటి సంబంధిత భాగస్వాములను ఈ చొరవ విజయం దిశగా సహకరించడానికి అవసరమైన ఫ్రేమ్ వర్క్ ను అందించడం ద్వారా దేశంలో చిన్న విమాన కార్యకలాపాల కోసం ఒక పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి ఈ పథకాన్ని ఉద్దేశించారు.

ఎయిర్ క్రాఫ్ట్ ఆ హెలికాప్టర్ మాన్యుఫ్యాక్చరర్స్, ఎయిర్ క్రాఫ్ట్ ఇంటీరియర్స్, ఎయిర్ క్రాఫ్ట్ మెషినరీ ఆ ఎక్విప్ మెంట్ కంపెనీలు, ఎయిర్ పోర్ట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు, డ్రోన్ లు, స్కిల్ డెవలప్ మెంట్, స్పేస్ ఇండస్ట్రీ, ఎయిర్ లైన్స్, ఎయిర్ లైన్ సర్వీసెస్ , కార్గో వంటి వాటితో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గ్లోబల్ సీఈఓల ఫోరమ్ లో కూడా పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై భారం

-పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్
-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

రాజన్న సిరిసిల్ల,మార్చి 26:(నేటినిజం ప్రతినిధి):పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై భారం పడుతుందని పీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణం తిప్పాపురంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ కరెంటు చార్జీలను తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వెంటనే పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ కరెంటు చార్జీల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల అయిపోయిన తర్వాత ఇలా పెంచడం సరైనది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిలిండర్ ధర 400 రూపాయలు ఉంటే ఇప్పుడు బిజెపి ప్రభుత్వం 1050 సిలిండర్ ధర ఉందని, ఇప్పుడు చార్జీలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపడం సరైనది కాదని మండిపడ్డారు. వెంటనే ధరలను తగ్గించాలని లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం రష్యా నుండి చమురు ధర తక్కువ ధరకు తీసుకొస్తున్నామని గొప్పలు చెప్పిన మాటలు ఏమైయ్యాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరాగాంధీ మహిళ తండ్రుల కళ్లనుండి నీళ్లు రావద్దని సిలిండర్లు తక్కువ ధరకు ఇచ్చి ఆదుకుందని గుర్తు చేశారు ఇప్పుడు ఉన్న బిజెపి ప్రభుత్వం అమాంతం ధరలను పెంచడం వల్ల మళ్ళీ మహిళలు కట్టెల పొయ్యి మీద వండుకునే స్థితికి చేరుకుందని వాపోయారు.

ధర్నాలు చేసి మళ్లీ అధికారంలోకి రావాలని చూస్తున్న బీజేపీ ప్రభుత్వంను ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక ముందే ఢిల్లీలో టిఆర్ఎస్ పార్టీ డ్రామా ఆడుతుందని, బిజెపి ప్రెస్ మిట్ల పెట్టి డ్రామా ఆడుతున్నారని ప్రజలకు వివరించారు. అటు రైతాంగాన్ని, పేద ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, అర్బన, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పిల్లి కనకయ్య ,వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు చిలుక రమేష్, మోడీగె చంద్రశేఖర్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కనికరపు రాకేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్య లక్ష్మి, తోట లహరి, బొజ్జ భారతి, చిలివేరి శ్రీనివాస్, కత్తి కనకయ్య, భాష రాజశేఖర్, పండుగ ప్రదీప్, సోయినెని కరుణాకర్, తూము సంతోష్, ఖమ్మం గణేష్, వస్తాది కృష్ణ గౌడ్, సాయిని అంజయ్య, బొడ్డు రాములు, నాగుల మహేష్, సాబీర్, నాగుల రాము గౌడ్, నాగుల రవి, డెంట్యాల ప్రకాష్, లింగంపల్లి కిరణ్, తంగెళ్ల గణేష్, గుడిసె కర్ణాకర్, దాడీ మల్లేశం, ఎర్రం ఆగయ్య, నరేష్, తిరుపతి, మెండే రాజు, కూర దేవయ్య, నక్క భూమయ్య, రేణుక, తదితరులు ఉన్నారు.

పేద అడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత భరోసా: ఎమ్మెల్యే కోరుకంటి

కరీంనగర్ , మార్చి 26: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పేదల కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 38,39, 47,49 డివిజన్లలో మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు సీఎం కెసిఆర్ చిత్రపటాన్ని లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ? తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. పేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత భరోసా సీఎం కేసీఆర్ అని, తెలంగాణ లోని పేదోళ్లకు అభయహస్తం, కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ పథకమని పేర్కొన్నారు. సమైక్య పాలనలో తెలంగాణలో ఆత్మహత్యలు ఆకలిచావులు వుండేవని కానీ, నేడు రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో ప్రజలంతా సంతోషంగా జీవిస్తున్నారని చెప్పారు.

సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

హైదరాబాద్, మార్చి 26:సమస్యల శాశ్వత పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సెంట్రల్ పార్క్ ఫేజ్ -1, 2 కాలనీల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా కాలనీల్ల

కేంద్రంలో చేతకాని ప్రభుత్వం : సతీష్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 26: ఎక్కడైనా రైతులు పంటలు పండకా, సరైన ధర రాక ఇబ్బందులు పడుతుంటరు.. కానీ మన తెలంగాణ రైతుల పంటను కేంద్రం కొనకుండా ఇబ్బందులు పెడుతుందని మన రైతులు పండించిన పంటను కొనలేని చేతకాని దద్దమ్మ ప్రభుత్వం కేంద్రంలో ఉందని టీఆర్ఎస్ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ వై. సతీష్ రెడ్డి అన్నారు. మీ ప్రజలకు నూకలు అలవాటు చేయండి అంటూ తెలంగాణను అవమానపర్చిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు నిరసనగా ఆయనకు నూకలు పార్సిల్ చేశారు టీఆర్ఎస్ సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ వై. సతీష్ రెడ్డి. టీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు, టీఆర్ఎస్ నాయకులు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ?.. రైతులకు కావాల్సిన అన్ని వసతులు నీళ్లు, కరెంటు, విత్తనాలు, ఎరువులు, సబ్సిడీలు, సాగు పెట్టుబడి కోసం రైతుబంధు లాంటి వసతులన్నీ రాష్ట్రప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు. కానీ..అన్నీ రాష్ట్రమే చూసుకున్నా.. పండిన పంటను కొనడానికి కూడా కేంద్రానికి చేతనైతలేదన్నారు. అదీగాక తెలంగాణ వడ్లను కొనుగోలు చెయ్యమని మంత్రుల బృందం ఢిల్లీకి పోతే?ఆ పీయూష్ గోషల్ మన తెలంగాణ రైతులను, తెలంగాణ ప్రజలను కించపర్చే విధంగా మీ ప్రజలకు నూకలు అలవాటు చేయండి అని తన ఉత్తరాధి అహంకారాన్ని వెల్లగక్కారన్నారు. దేశంలో రైతులు పండించిన ప్రతీ గింజ కొనాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనన్నారు. అందుకే కదా ఎఫ్ సీఐని పెట్టింది? అందుకే కదా ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ తెచ్చింది ఏమన్నా అంటే దేశంలో సరిపడా నిల్వలు ఉన్నాయని అంటూరు అన్ని నిల్వలే ఉంట. దేశంలో ఆకలి చావులు ఎందుకు తగ్గట్లేదని ప్రశ్నించారు. రీసెంట్ గా వచ్చిన హంగర్ ఇండెక్స్ లో భారతదేశం చివరిస్థానంలో ఎలా ఉంది అని వై సతీష్ రెడ్డి ప్రశ్నించారు.

తెలంగాణ లాంటి కొత్త రాష్ట్రంలో వ్యవసాయం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంటే ప్రోత్సహించాల్సింది పోయి.కాళ్లల్ల కట్టె పట్టినట్టు మేం బాయిల్డ్ రైస్ కొనం, రా రైసే కొంటామని అదే మాట చెప్పడం సిగ్గు చేటన్నారు. నువ్వు రాజకీయంగా మమ్మల్ని ఎంత విమర్శించినా ఊరుకున్నాం కానీ. తెలంగాణ జోలికి వచ్చి, తెలంగాణను కించపర్చే విధంగా నూకలు తినమన్న మీ బీజేపీకి తెలంగాణలో నూకలు చెల్లినయ్ తమ అధినాయకుల పిలుపుకోసం ఎదురు చూస్తున్నాం. ఏప్రిల్ 2 తర్వాత మీతో నూకలు తినిపిస్తమ్ మిమ్ములను కేంద్రం కుర్చీలకెళ్లి నూకిందాకా ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణకు ఉద్యమాలు కొత్తకాదు, పోరాటడం కొత్త కాదు అది తమ నెత్తురులోనే ఉందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. గతంలో తెలంగాణతో గోక్కున్నోళ్లంతా ఏడున్నరో ఓసారి యాదికి తెచ్చుకోవాలని తీవ్రంగా హెచ్చరిస్తూ. ఆ కేంద్రమంత్రి పీయూష్ గోయల్ కు తాము ఈ నూకలను పార్సిల్ చేస్తున్నాం. తమ తెలంగాణ బిడ్డలను తినమన్న నూకలు మీకు పంపిస్తున్నాం..వాటిని తింటావో లేకపోతే నీ తద్దినానికే వాడుకుంటవో మీ ఇష్టమని సతీష్ రెడ్డి హెచ్చరించారు. మరోసారి తెలంగాణ తిండిని ఎక్కిరిస్తే చీరి చింతకు కడ్తామని వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు సతీష్ యాదవ్, జగన్ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తెరాస విద్యార్థి విభాగం నాయకులు షఫీ, తెరాస సోషల్ మీడియా సైనికులు అక్షయ్, అనిల్ గౌడ్, సంతోష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దసరా కల్లా ఎస్టీపీలను అందుబాటులోకి తేవాలి

హైదరాబాద్, మార్చి 26:మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణంలో భాగంగా అంబర్‌పేట, నాగోల్‌లో నిర్మిస్తున్న సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల (ఎస్టీపీ) నిర్మాణ పనులను శుక్రవారం జలమండలి ఎండీ దానకిశోర్ పరిశీలించారు. నిర్మాణం జరుగుతున్న తీరును ఆయన అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. దసరాలోపు ఎస్టీపీల నిర్మాణం పూర్తయ్యేందుకు 24 గంటలు పనులు చేయాలని, ఇందుకోసం 3 షిఫ్టుల్లో కార్మికులు పని చేసేలా చూసుకోవాలని సూచించారు. అన్ని ఎస్టీపీల నిర్మాణ పనులు దశలవారీగా కాకుండా ఏక కాలంలో జరగాలని పేర్కొన్నారు. ఇందుకు తగిన కార్మికులు, యంత్రాలు, సామగ్రిని సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్మికులు కచ్చితంగా రక్షణ పరికరాలను ఉపయోగించేలా చూడాలని ఆయన సూచించారు. ఎస్టీపీ ప్రాంగణంలో వివిధ దశల నిర్మాణ పనుల వివరాలతో కూడిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాల ని ప్రత్యేకంగా చెప్పారు. చాదర్‌ఘాట్ నుంచి నాగోల్ ఎస్టీపీ వరకు నిర్మించ తలపెట్టిన మెయిన్ సైట్‌ను నాగోల్ బ్రిడ్జి సమీపంలో సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో ఆయన జలమండలి ఎస్టీపీ విభాగ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి ఎస్టీపీకి సంబంధించి పూర్తి ప్రాజెక్టు వివరాలు, వర్ షెడ్యూళ్లను రూపొందించుకొని ఆ ప్రకారం ప్రణాళికాబద్ధంగా పనులు చేసి, దసరా వరకు ఎస్టీపీలను పూర్తి చేయాలని నిర్మాణ సంస్థకు ఎండీ సూచించారు. మొదటి దశ.. మే నెలలోపు సివిల్ వరులు పూర్తి చేస్తేనే దసరా వరకు ఎస్టీపీలను పూర్తి చేసే అవకాశం ఉంటుందని, ఇందుకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచి పనులు జరిగేలా చూడాలన్నారు. ఏక కాలంలో ఎస్‌బీఆర్ (సీక్వెన్షల్ బ్యాచ్ రియాక్టర్), సీసీటీ (క్లోరిన్ కాంటాక్ట్ ట్యాంక్), తదితర పనులను జరపాలన్నారు. కార్యక్రమంలో జలమండలి ఈడీ డా.ఎం.సత్య నారాయణ, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్‌బాబు, ఎస్టీపీల సీజీఎంలు, జీఎంలు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆహ్వానము

జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్

ప్రపంచ రికార్డులు నెలకొల్పిన శ్రీ త్యాగరాయ గానసభ

శ్రీ జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన "జీవనది" కథలు, నాటిక సంపుటి ఆవిష్కరణ మరియు శ్రీ గుదిబండి వెంకటరెడ్డి, శ్రీ వి.వి. రాఘవరెడ్డి గార్లకు అంకితోత్సవం

కృతి స్వీకర్తలు

శ్రీ గుదిబండి వెంకటరెడ్డి

శ్రీ వి.వి. రాఘవరెడ్డి

ముఖ్య అతిథి : ప్రొ॥ ముదిగొండ శివప్రసాద్, చారిత్రక నవల చక్రవర్తి

సభాధ్యక్షులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు, సంపాదకులు, సాహితీకిరణం

సభా ప్రారంభం : శ్రీ కళా వి.వి.ఎస్. జనార్ధనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ

అతిథుల సత్కారం : శ్రీ బైస దేవదాసు, సంపాదకులు, నేటినిజం

పుస్తక సమీక్ష : శ్రీ పెద్దూరి వెంకటదాసు, కథా రచయిత

స్పందన : శ్రీ జన్నాభట్ల నరసింహప్రసాద్, శ్రీ గుదిబండి వెంకటరెడ్డి, శ్రీ వి.వి. రాఘవరెడ్డి

సాంస్కృతిక కార్యక్రమాలు: లలిత సంగీత విభావరి

సమర్పణ: శ్రీ శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమి స్థాపకురాలు సంగీతగురువు శ్రీమతి చిల్లా శివపార్వతి శిష్య బృందం మరియు

దేశభక్తి గీతాలు: గానం: శ్రీమతి జన్నాభట్ల లక్ష్మీకామేశ్వరి

తేది: 29-03-2022, మంగళవారం, సాయంత్రం 5:30 గంటలకు

కళా సుబ్బారావు కళావేదిక (శ్రీ త్యాగరాయ గానసభ), చిక్కడపల్లి, హైదరాబాద్.

గుదిబండి వెంకటరెడ్డి, వి.వి. రాఘవరెడ్డి
జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్

శ్రీమతి కళా శారదా దీక్షితులు
ప్రధాన కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ

ఢిల్లీలో రిజిస్టరయిన కొత్త వాహనాల్లో ఈ-వెహికిల్స్ 8.2 శాతం!

హైదరాబాద్, మార్చి 26: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు ఒంట్లో నెత్తురుంటే, మగాడైతే కేంద్రంచే ధాన్యం కొనిపించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని స్పష్టం చేశారు.

తెలంగాణ భవన్‌లో మంత్రి ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పంజాబ్‌లో వరి ధాన్యం, గోధుమలను సేకరిస్తున్న మాదిరిగానే తెలంగాణ నుండి వానాకాలం, యాసంగి ధాన్యం సేకరించాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. కానీ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యవహరించిన తీరు, తెలంగాణ ప్రజలను అవమానించిన తీరు గుండెల నిండా బాధ నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీ ధాన్యం మీరే కొనండి.. మీ నూకల బియ్యాన్ని మీ ప్రజలకు మీరు అలవాటు చేయండి.. మేము పీడీఎస్ బియ్యం ఆపేస్తాం.. మీరు నూకలను పీడీఎస్ కింద ఇవ్వండని పీయూష్ గోయల్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజలను అవమానించిన కేంద్ర మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనని చెప్పిన కిరణ్ కుమార్ రెడ్డి దిక్కు లేకుండా పోయాడని గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం చేసే పార్టీలు కనుమరుగవడం ఖాయమన్నారు.

యాసంగిలో వరి వేస్తే కేంద్రంతో కొనిపిస్తానని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. కేసీఆర్‌ను పట్టించుకోవద్దని బండి అన్నారు. ఇప్పుడేమో రాష్ట్రం సహకరించట్లేదని బండి అంటున్నారు. వారు ఏం మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. బండి సంజయ్ అసలు మనిషేనా..? బీజేపీ అధ్యక్షుడేనా అని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు.

సార్వత్రిక సమ్మెలో హమాలీ సంఘాలు పాల్గొనవద్దు

హైదరాబాద్, మార్చి 26:ఈ నెల 28, 29 తేదీల్లో దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనకుండా, ప్రభుత్వానికి సహకరించాలని తెలంగాణ పౌరసరఫరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.అనిల్ కుమార్ హమాలీ సంఘాలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఏప్రిల్ నెలకు సంబంధించిన నిత్యావసర సరుకుల రవాణా 28, 29 తేదీల్లో జరుగుతుంది. హమాలీలు సమ్మెలో పాల్గొంటే ఏప్రిల్ నెల రేషన్ పంపిణీ ప్రక్రియపై ప్రభావం చూపుతుందని అన్నారు.

దీనిని దృష్టిలో పెట్టుకొని పేద ప్రజలకు రేషన్ సరుకులు తీసుకోవడానికి ఎదురు చూడాల్సిన పరిస్థితులు రాకుండా చూడాలని అనిల్ కుమార్ కోరారు.

గోదాముల్లో పనిచేస్తున్న హమాలీల తరుపు సంఘ నాయకులకు, హమాలీలు సమ్మెలో పాల్గొనవద్దని అన్నారు. హమాలీల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నాలు జరుగుతాయని తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ సార్వత్రిక సమ్మెలో పాల్గొనకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఉగాది తర్వాత నూక ఎవరో.. పొట్టు ఎవరో తేలుస్తాం : మంత్రి పువ్వాడ

హైదరాబాద్, మార్చి 26:తెలంగాణలో పండించిన ధాన్యం సేకరణ విషయంలో నిర్లక్ష్యంగా వహిస్తోన్న కేంద్రంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

మంత్రులు నిరంజన్ రెడ్డి, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ.. ఉగాది తర్వాత ఉగ్ర తెలంగాణను చూస్తారని పేర్కొన్నారు. ఉగాది వరకు ప్రశాంతంగా కేంద్రానికి నిరసనలు, వినతులు తెలుపుతామన్నారు. ఉగాది తర్వాత నూక ఎవరో, పొట్టు ఎవరో తేలుస్తామని తేల్చిచెప్పారు. సికింద్రాబాద్ ప్రజలకు కిషన్ రెడ్డి నూకలు తినిపించి చూడాలి. లేదా పీయూష్ గోయల్‌తో తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పించాలని అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు సమస్యను అర్థతతో కూడిన హృదయంతో చూడాలన్నారు.

రాజకీయ కోణంలో, రాజకీయ కక్షతో తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నాం అని భావిస్తే అది శుకానందమే అవుతుందని మంత్రి పువ్వాడ స్పష్టం చేశారు.

గిరిజన రైతుల పంట భూములకు నీటి సౌకర్యం కల్పించాలి

కరీంనగర్ , మార్చి 26: (నేటినిజం ప్రతినిధి): వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా గిరివికాసం పథకం ద్వారా గిరిజన రైతుల పంట భూములకు బోర్ల ద్వారా నీటి సౌకర్యం కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి, భూగర్భ జలవనరుల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో గిరి వికాసం పథకం అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీరు సౌకర్యం లేక మోడుబారిన గిరిజన రైతుల పంట భూములకు బోర్ల ద్వారా సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన గిరివికాస్ పథకం అమలకు జిల్లాలో 8 కోట్ల 18 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందని అన్నారు. జిల్లాలో అదనంగా పలిమెల, మహాదేవపూర్, కాటారం, మహాముత్తారం, భూపాలపల్లి, గన్పూర్, రేగొండ, చిట్యాల మండలాల్లోని 31 గ్రామాలలో 640 గిరిజన రైతులకు చెందిన 1,233 ఎకరాలకు 218 బోర్లు వేసి మోటార్లను బిగించి విద్యుత్ కనెక్షన్ ఇఇప్పటికే గుర్తించిన 31 గిరిజన ఆవాసాల పంటభూములకు విద్యుత్ సరఫరా కొరకు 3 పేజ్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని వెంటనే భూగర్భ జలాలను గుర్తించి బోరు వేయడానికి సరైన పాయింట్ లను ఏర్పాటు చేసేందుకు అధునాతనమైన జియోఫిజికల్ పరికరాలను కొనుగోలు చేసి జియాలజిస్ట్ ల ద్వారా నెలరోజుల్లోగా బోర్ వేసేందుకు పాయింట్లను గుర్తించి వర్షాకాలం ప్రారంభంలోగా బోర్లు వేసి, మోటార్లు బిగించి, విద్యుత్ కనెక్షన్ ఇప్పించి గిరిజన రైతులకు అందజేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి, భూగర్భ జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బోర్లు అవసరమన్న గిరిజన రైతులు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తులు స్వీకరించి నీటి లభ్యతపై ఆయా రైతుల పంట పంట భూములను పరీక్షించాలని అన్నారు.

యాదాద్రిలో ఈనెల 28న మహాకుంభ సంప్రోక్షణ.. అధికారులతో ఇంద్రకరణ్ రెడ్డి సమీక్ష

యాదాద్రి, మార్చి 26:రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఇవాళ యాదాద్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 28న యాదాద్రిలో మహాకుంభ సంప్రోక్షణ నిర్వహించనున్నారు. ఆ కార్యక్రమ ఏర్పాట్లు, నిర్వహణపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, సీపీ మహేశ్ భగవత్, కలెక్టర్ పమేలా సత్పతి, వివిధ శాఖల తెలంగాణ ప్రజలు నూకలు తినండి.. అంటూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలంగాణ ప్రజలను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ యాదగిరిగుట్టలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ దిష్టిబొమ్మను టీఆర్ఎస్ శ్రేణులు దగ్ధం చేశారు. సమీక్ష తర్వాత ఈ నిరసనలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి

జగిత్యాల,మార్చి 26: జగిత్యాల జిల్లా గొల్లపల్లి రోడ్డు వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడ కక్కడే మృతి చెందాడు. పెగడపల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన కొత్తకొండ నాగరాజు బైక్‌పై వెళ్తుండగా జగిత్యాల జిల్లా కేంద్రంలో గొల్లపల్లి రోడ్డు స్మశాన వాటిక వద్ద బైక్ అదుపుతప్పింది. ఈ ఘటనలో నాగారాజు రోడ్డు మీద పడిపో యాడు. అప్పుడే వెనుక వస్తున్న టాటా ఏస్ వాహనం అతడి తల మీదినుంచి వెళ్లింది. దీంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు.

ఏప్రిల్ నుంచి పారాసిటమాల్ సహా 800 అత్యవసర మందుల ధరలు భారం

న్యూఢిల్లీ, మార్చి 26: ఏప్రిల్ 1 నుంచి పారాసిటమాల్ సహా రోజువారీ ఉపయోగించే 800 ఔషధాల ధరలు 10.7 శాతం పెరగనున్నాయి. 2021 క్యాలెండర్ సంవత్సరం హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ (డబ్ల్యూపీఐ)లో 10.7 శాతం సవరించినట్టు జాతీయ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌పీపీఏ) ప్రకటించింది.

దీంతో జాతీయ జాబితాలో ఉన్న అత్యవసర మందుల ధరలు ఎగబాకనున్నాయి. జ్వరం, ఇన్ఫెక్షన్స్, గుండె జబ్బులు, హైబీపీ, చర్మ వ్యాధులు, ఎనీమియా చికిత్సకు ఉపయోగించే మందులు పెరగనున్నాయి. పారాసిటమాల్, ఫెనోబర్బిటోన్, అజిత్రోమైసిన్, సిప్రాన్, హైడ్రోక్లోరైడ్, మెట్రిండజోల్ వంటి మందుల ధరలు భారం కానున్నాయి. ప్రొవిజన్స్ ఆఫ్ డ్రగ్స్ (ధరల నియంత్రణ) ఉత్తర్వులు 2013ను అనుసరించి తదుపరి చర్యల నిమిత్తం ఈ విషయాన్ని సంబంధిత వర్గాల దృష్టికి తీసుకువస్తున్నట్టు ఎన్‌పీపీఏ పేర్కొంది.

రిలయన్స్ పవర్‌కు అనిల్ అంబానీ రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 26: రిలయన్స్ పవర్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలకు డైరెక్టర్‌గా ఉన్న అనిల్ అంబానీ రాజీనామా చేశారు. లిస్టెడ్ కంపెనీతో సంబంధాలు ఉండవద్దు అని సెబీ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సెబీ మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం రిలయన్స్ పవర్ బోర్డు నుంచి తప్పుకుంటున్నట్లు ఆ సంస్థ తన బీఎస్ఈ ఫైలింగ్‌లో పేర్కొన్నది. అలాగే రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బోర్డు నుంచి కూడా అనిల్ అంబానీ వైదొలుగుతున్నట్లు మరో ఫైలింగ్‌లో వెల్లడించారు. రిలయన్స్ సంస్థల నుంచి అక్రమ రీతిలో విదేశాలకు నిధులు మళ్లించారన్న ఆరోపణలపై అనిల్‌తో పాటు మరో ముగ్గురిపై ట్రేడింగ్ మార్కెట్ ఆంక్షలు విధించింది. స్వతంత్ర డైరక్టర్ హోదాలో అదనపు డైరెక్టర్‌గా రాహుల్ సారిన్‌ను నియమిస్తున్నట్లు రిలయన్స్ సంస్థలు వెల్లడించాయి.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డ కాదా?.. మంత్రి గంగుల ధ్వజం

హైదరాబాద్, మార్చి 26: ధాన్యం సేకరణ అంశంపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అవమాన పూరిత, నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర మంత్రులు నిరంజన్ రెడ్డి, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ కలిసి తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతుల పై అవమానకరంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ధాన్యం సేకరణ అంశాలపై కేంద్ర మంత్రిని ఐదుసార్లు రాష్ట్ర మంత్రుల బృందమే కలిసిందని, ప్రతిసారీ అవహేళన చేస్తూ అవమానకరంగా మాట్లాడారని దుయ్యబట్టారు. అయినా తెలంగాణ రైతాంగం కోసం వాటన్నింటిని భరించి మొన్నటి రోజున కలిశామని ఈసారి వారి తీరు పరాకాష్టకు చేరుకుంది అన్నారు. తెలంగాణ ధాన్యాన్ని సేకరించాలేమని చెబుతూ, తెలంగాణ ప్రజలకు నూకలు తినిపించే అలవాటు చేయాలని మాట్లాడారన్నారు. ఈ మాటల్ని ఖండించాల్సిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డ కాదా? అని ప్రశ్నించారు.

తెలంగాణ ప్రజలకు, రైతులకు అన్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వానికి వంత పాడడం అనైతికమని మండిపడ్డారు. నిజాల్ని వక్రీకరించేలా కేంద్ర మంత్రి హోదాలో అబద్దాలు చెప్పడం హేయమన్నారు. ఒప్పందం చేసిన పరిస్థితులపై కొట్లాడాల్సిన బాధ్యత కిషన్ రెడ్డికి లేదా? అని నిలదీశారు. రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల కేరళకు, 12 వేల మెట్రిక్ టన్నుల కర్ణాటకకు, 60 లక్షల మెట్రిక్ టన్నుల తెలంగాణకు ఒకే సీఎంఆర్ గడువు ఎలా సమంజసం అని ప్రశ్నించారు. ఏప్రిల్ 2వ తేదీ లోగా తెలంగాణ ధాన్యం సేకరిస్తామని కేంద్రం ఉత్తర్వులు ఇవ్వాలి. లేదంటే సీఎం కేసీఆర్ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని మంత్రి కమలాకర్ హెచ్చరించారు.

పెన్నాంట్ టెక్నాలజీస్ కొత్త కార్పొరేట్ కార్యాలయం హైదరాబాద్‌లో ప్రారంభం



హైదరాబాద్, మార్చి 26:అంతర్జాతీయ బ్యాంకింగ్, ఆర్థిక సేవల పరిశ్రమకు భవిష్యత్తులోనూ ఉపయోగపడేందుకు సిద్ధంగా ఉన్న సేవలందించే ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీ అయిన పెన్నాంట్ టెక్నాలజీస్ తన కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని హైదరాబాద్ నగరంలో గల సైబర్ గేట్‌వే వద్ద ప్రారంభించింది. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు డాక్టర్ రాజీవ్ శర్మ ఐఏఎస్ (రిటైర్డ్) ఈ కొత్త కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెన్నాంట్ టెక్నాలజీస్ డైరెక్టర్, సీఈవో రామకృష్ణ రాజు మాట్లాడుతూ... హైదరాబాద్ నగరంలోని తమ కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించినందుకు తాము ఎంతో సంతోషిస్తున్నామన్నారు. ప్రత్యేకించి మార్కెట్లో తమ ఉత్పత్తికి అద్భుతమైన ఆదరణ చూస్తున్న సమయంలో ఈ కార్యాలయం ప్రారంభమైందన్నారు.

పెన్నాంట్ ఇప్పుడు వృద్ధి దశలో ఉందన్నారు. అంతర్జాతీయ కస్టమర్లకు నిరంతరం మారే అవసరాలను సమర్థంగా తీర్చేందుకు తమ ప్రణాళికలకు ఈ పెద్ద కేంద్రం సరిగ్గా సరిపోతుందన్నారు. కృత్రిమ మేధ, క్లౌడ్, ఆటోమేషన్ మొదలైన అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలతో కూడిన రాబోయే తరం ఉత్పత్తులను తమ కస్టమర్లకు అందించడానికి ఈ కేంద్రంతో సమకూరిన బలం తమకు వీలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ రాజీవ్ శర్మ, హైసియా ఉపాధ్యక్షుడు కిరణ్ చెరుకూరి, వాణిజ్యవేత్త సునీల్ చలమలశెట్టి, పెన్నాంట్ టెక్నాలజీస్ సీఈవో అండ్ డైరెక్టర్ రామకృష్ణరాజు, పెన్నాంట్ టెక్నాలజీస్ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రదీప్ వర్మ, పెన్నాంట్ టెక్నాలజీస్ కన్సల్టింగ్ డైరెక్టర్ దాట్ల రవివర్మ, పెన్నాంట్ టెక్నాలజీస్ ప్రొడక్ట్ ఇంజినీరింగ్ విభాగాధిపతి పి.ఎ.శ్రీనివాసవర్మ, పెన్నాంట్ టెక్నాలజీస్ సాఫ్ట్‌వేర్ సర్వీసెస్ విభాగాధిపతి డి.రామకృష్ణ వర్మ, పెన్నాంట్ టెక్నాలజీస్ అడ్మినిస్ట్రేషన్, ఫైనాన్స్ విభాగాధిపతి ఎస్.రవి, తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధుపై బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ ప్రశంసలు

హైదరాబాద్, మార్చి 26: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశంసల వర్షం కురిపించారు. సికింద్రాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో ఏర్పాటు చేసిన దళిత బంధు లబ్ధిదారుల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే రాజాసింగ్ పాల్గొని పాల్గొని ప్రసంగించారు.

ధూల్‌పేటలో ఒక బర్త్‌డే పార్టీకి రూ. 10 లక్షలు ఖర్చు చేస్తారు.. పెళ్లికి అయితే రూ. 50 లక్షల నుంచి రూ. కోటి వరకు ఖర్చు చేస్తారని రాజాసింగ్ పేర్కొన్నారు. డబ్బులను వృధా చేయకూడదు. ప్రతి ఒక్కరూ డబ్బుల విలువ తెలుసుకోవాలి. మీ అందరికీ ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణ ప్రభుత్వం దళిత కుటుంబాల కోసం దళిత బంధు అనే మంచి పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా దళితులందరూ లబ్ధి పొందాలి. మంచి వ్యాపారం చేసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళితబంధు పథకంతో మేం ఇలా బాగుపడుతున్నామని, పది మందికి మీరు చెప్పాలి. ఈ పథకం వల్ల మాకు ఇంత లాభం జరిగింది. మీరు కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులు సూచించాలి. ఏ న

పట్టణాభివృద్ధే ధ్యేయం-ఎమ్మెల్యే రమేష్ బాబు

-26వ వార్డులో రూ.4 లక్షలతో రోడ్లకు భూమిపూజ

రాజన్న సిరిసిల్ల,మార్చి 26:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పురపాలక సంఘం పరిధిలోని 26వ వార్డులో శనివారం ఎమ్మెల్యే రమేష్ బాబు ఎస్సిఎస్పీ సబ్ ప్లాన్ నిధులు రూ.4 లక్షలతో సీసీ రోడ్లకు స్థానిక కౌన్సిలర్ ముప్పిడి సునంద ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అన్ని వార్డులలో కూడా అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో పట్టణానికి రూ.20 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, అట్టి నిధులతో ప్రతిపక్ష వార్డు లలోనే 4 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. 20 కోట్ల నిధుల లో ఇప్పటికే 13 కోట్ల వర్క్స్ కు టెండర్లు పూర్తయ్యాయని, మిగతా 7 కోట్ల వర్క్స్ కు కూడా త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని అన్నారు. పట్టణంలో రూ.43 కోట్లతో మిషన్ భగీరథ పనులు దాదాపు 90 శాతం పూర్తయ్యాయని, మిగతా పనులు కూడా త్వరలోనే పూర్తి చేసి మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా దెబ్బతిన్న రోడ్లకు 2 కోట్ల నిధులు కేటాయించి శాశ్వత మరమ్మతులు చేస్తామని పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం పట్టణంలో ఉన్న బోర్లలో నీరు ఎండిపోకుండా ఉండడానికి గుడి చెరువులో నీరు నింపడం జరిగిందని, అలాగే పట్టణంలో శాశ్వత డ్రైనేజీ పరిష్కారం కోసం 33 కోట్లతో పనులకు మంత్రి కేటీఆర్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని పేర్కొన్నారు. రూ.10కోట్ల నిధులతో సినారె కళా భవనాన్ని 1000 మంది కూర్చునే విధంగా ఆడిటోరియం నిర్మిస్తామని, పట్టణంలో 5కోట్లతో మినీ స్టేడియం పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. వేములవాడ పట్టణానికి ప్రజలకిచ్చిన హామీలను అంచలంచేలుగా అన్ని నెరవేరుస్తామని తెలిపారు. పట్టణంలోని పలు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లి మరిన్ని నిధులు తీసుకువచ్చి అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తామని వారు అన్నారు.

అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ వేములవాడ పట్టణానికి ఎస్సిఎస్పీ నిధులు ఒక కోటి 75 లక్షల రూపాయలు నిధులు మంజూరు కావడం జరిగిందని, దానిలో భాగంగానే రిజర్వేషన్ కాబడిన వార్డులకు 20 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. మిగతా వార్డు లకు కూడా అత్యధిక నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పాలకవర్గం పనిచేస్తుందని, పట్టణంతో పాటు విలీన గ్రామాల కూడా అభివృద్ధి చెందాలని ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రత్యేక చొరవతో పట్టణానికి 20 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులు మంజూరు కావడం జరిగిందని అన్నారు. వచ్చిన నిధులతో అన్ని వార్డులలో పలు అభివృద్ధి పనులు చేస్తామని, అలాగే పట్టణంలో డ్రైనేజీ సమస్య, రోడ్లు, శానిటేషన్, ఏ ఇతర సమస్యలు ఉన్నా శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. రానున్న కాలంలో ఎమ్మెల్యే రమేష్ బాబు చొరవతో పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ రావు, వైస్ చైర్మన్ రాజేందర్, పాలకవర్గ సభ్యులు శ్రీనివాస్ రావు, బింగి మహేష్ గొలి మహేష్,ఇ ప్పల,నిమ్మశెట్టి విజయ్ ,అజయ్,కొండ పావని కోఆప్షన్ సభ్యులు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, సీనియర్ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఊరూరా నిర్వహించాలి

-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉమేందర్ గౌడ్

రాజన్న సిరిసిల్ల,మార్చి 26:(నేటినిజం ప్రతినిధి):తెలుగుదేశం పార్టీ 40 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈనెల 29న ఇంటింటా పండుగలా ఊరు గ్రామ, మండల, పట్టణ, నియోజకవర్గ, పార్లమెంట్ కార్యాలయాలలో పార్టీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ముంజ ఉమేందర్ గౌడ్ పార్టీ శ్రేణులను కోరారు .రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీని తెలంగాణలో బలోపేతం, పూర్వవైభవం తెచ్చే విధంగా ఆవిర్భావ దినోత్సవాలను వేదికగా మలచు కోవాలని, అందుకు తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కృషి చేసిందని అన్నారు.నియోజకవర్గ కోఆర్డినేటర్ లు, బాధ్యులు, గ్రామ, మండల, పట్టణ, పార్లమెంట్ కమిటీల సభ్యులు, రాష్ట్ర కమిటీ, రాష్ట్ర అనుబంధ కమిటీల నాయకులు, పార్టీ కుటుంబ సభ్యులు, అందరూ సమన్వయంతో గ్రామ స్థాయి నుండి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి వరకు కార్యక్రమంలో పాల్గొని 40వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేసి గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు తెలుగుదేశం పార్టీ సత్తా చాటాలని అన్నారు

నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రమేష్ బాబుకు సత్కారం

రాజన్న సిరిసిల్ల,మార్చి 26:(నేటినిజం ప్రతినిధి):: వేములవాడ పట్టణంలోని సినారె కళామందిరం పునః నిర్మాణం కొరకు నిధుల మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే రమేష్ బాబుకునృత కళానికేతన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబుకు నృత్య కళానికేతన్ కళాకారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్లా పోశెట్టి, సలహా దారులు బొడ్డు రాములు, వరాల దేవయ్య, గౌరవ అధ్యక్షులు సోమినేని బాలు, అధ్యక్షులు గంగా శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మి, నారాయణ, ఉపాధ్యక్షులు సవనపెల్లి శ్రీనివాస్, సభ్యులు అన్నారపు అనిల్, కుమార్, చింతకింది జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సౌదాలమ్మ ఆలయ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలి

-డిప్యూటీ ఎమ్మార్వోకు యాదవ కులస్తుల వినతి

రాజన్న సిరిసిల్ల,మార్చి 26:(నేటినిజం ప్రతినిధి):యాదవ కులదైవమైన సౌదాలమ్మ ఆలయ నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ యాదవ కులస్తుల ఆధ్వర్యంలో శనివారం డిప్యూటీ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సౌదాలమ్మ ఆలయ నిర్మాణం కొరకు ప్రభుత్వ భూమిని సర్వే జరిపి, స్థలం కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని డిప్యూటీ ఎమ్మార్వో తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, బీజేపీ నాయకుడు ముప్పిడి శ్రీనివాస్ ఉన్నారు.

దళిత బంధు కోసం పకడ్బందీ చర్యలు : మంత్రి పువ్వాడ అజయ్

ఖమ్మం, మార్చి 25:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు అమలు చేసేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలంను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిన సందర్భంగా దళిత బంధు పూర్తి స్థాయిలో అమలుపై ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని డీపీఆర్సీ భవన్ నందు ప్రజా ప్రతినిధులు, ప్రత్యేక అధికారులతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా కలెక్టర్ వీపీ గౌతం, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జడ్పీ చైర్మన్ కమల్ రాజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ? ప్రతి దళిత కుటుంబం ఆర్థిక పురోగాభివృద్ధి సాధించాలనే ఆకాంక్షతో ప్రభుత్వం ఈ పథకం రూపకల్పన చేసిందని వివరించారు. ఎవరు ఏ యూనిట్ ఏర్పాటు చేసుకోవాలన్నా ఎలాటి అభ్యంతరం లేదన్నారు. అయితే పెట్టే యూనిట్ పై అనుభవముంటే బావుంటుందని సూచించారు.

అందరూ ఒకే తరహా యూనిట్ లు కాకుండా వివిధ రంగాలను ఎంపిక చేసుకుని, వాటిలో కలిగే ఇబ్బందులు, ప్రయోజనాలు చెప్పాల్సిన బాధ్యత ప్రత్యేక అధికారులు చూసుకోవాలన్నారు. చింతకాని మండలంలోని 25 గ్రామాల్లో పూర్తి స్థాయిలో అందరికీ అందిస్తామన్నారు. సమగ్రత కుటుంబ సర్వే ద్వారా వెరిఫై చేసిన ఆధారంగా ఉన్న ప్రతి దళిత కుటుంబానికి ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (రేషన్ కార్డు), ఆధార్ కార్డు ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగకుండా, ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం వర్తింపజేసేందుకే ప్రతి గ్రామానికి ప్రత్యేక అధికారిని నియమించినట్టు చెప్పారు. ఏదైనా మంచి పని చేసినప్పుడు కొన్ని దుష్ట శక్తులు వస్తూనే ఉంటాయన్నారు.

చేస్తున్న పని ప్రజలకు ఉపయోగపడేది అయినపుడు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం ఆయా స్పెషల్ ఆఫీసర్ల నుండి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఫైన్ డైనింగ్ లంచ్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్తా

హైదరాబాద్, మార్చి 26:ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఫైన్ డైనింగ్ లంచ్ కార్యక్రమంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హైదరాబాద్ లోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో, గచ్చిబౌలి ఫ్లైఓవర్ వద్దన, గచ్చిబౌలిలో శ్రీ.ఎ.హెచ్.ఎం. ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో శ్రీ.ఎ.హెచ్.ఎం. కాలేజ్ లో జరిగిన ఫైన్ డైనింగ్ లంచ్ కార్యక్రమానికి ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబోర్నో బోస్ శ్రీ.ఎ.హెచ్.ఎం. ఛైర్మన్, ఐ ఆన్ డుబియర్, ఏరియా డైరెక్టర్ తాజ్ హోటల్స్ అండ్ జనరల్ మేనేజర్, తాజ్ కృష్ణ మిస్టర్ మనీష్ దయ జనరల్ మేనేజర్, నోవాటెల్ హెచ్ఐసీసీ, రూబిన్ చెరియన్, జనరల్ మేనేజర్, నోవాటెల్ హైదరాబాద్, విమానాశ్రయం. మిస్టర్ శోభిత్ సాహ్నీ, జనరల్ మేనేజర్, పార్క్ హయత్ హైదరాబాద్, ఎస్. రెజినాల్డ్ కార్బెట్, ఏరియా జనరల్ మేనేజర్, లెమన్ ట్రీ హోటల్స్, సౌత్ ఇండియా. సందీప్ జోషి, క్లస్టర్ జనరల్ మేనేజర్, వెస్ట్ ఇండియా రాడిసన్ హోటల్ గ్రూప్ సౌత్ ఆసియా అండ్ జనరల్ మేనేజర్, రాడిసన్ బ్లూ ప్లాజా బంజారా హిల్స్ హైదరాబాద్, మిస్టర్ జూలియస్ ఫెర్నాండెజ్, వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్, అవసా హోటల్స్. ఎన్ఎస్ఎన్ మోహన్, సీఈఓ, కెన్నెడీ హాలిడేస్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ? స్కల్ ఇంటర్నేషనల్ హైదరాబాద్., మిస్టర్ వేణుగోపాల్, జనరల్ మేనేజర్, హోటల్ ఐబీఐఎస్ హైదరాబాద్. మిస్టర్ రోహిత్ అహుజా, జనరల్ మేనేజర్, హోటల్ దస్ల్ల, హైదరాబాద్. మిస్టర్ అజయ్ అలెగాండర్, ఫుడ్ అండ్ బెవరేజ్ లీడ్ ? పాన్ ఇండియా, జేఎల్ఎల్. మిస్టర్ హక్కి సగ్లామ్, వైస్ కాన్సులేట్ జనరల్ ఆఫ్ టర్కీ రిపబ్లిక్, హైదరాబాద్, చెఫ్ చలపతి రావు, మేనేజింగ్ పార్టనర్, సింప్లీ సౌత్ రెస్టారెంట్లు చెఫ్ ధర్మేందర్ లాంబా, ఎగ్జిక్యూటివ్ చెఫ్, హోటల్ ట్రైడెంట్ హైదరాబాద్, వాల్మీకి హరికిషన్, వ్యవస్థాపకుడు అండ్ మేనేజింగ్ పార్టనర్ వాల్మీకి టూర్ అండ్ ట్రావెల్ సొల్యూషన్స్, విను జాకబ్ వర్గీస్, జనరల్ మేనేజర్, హెచ్ఎం హోస్ట్ ఇంటర్నేషనల్, ఆర్జీఐ విమానాశ్రయం, హైదరాబాద్, చెఫ్ అమీ మరాతే కో-ఫౌండర్ అండ్ క్యులినరీ డైరెక్టర్ సుజీస్ కిచ్, అరుణ్ కుమార్ గుప్తా రీజినల్ మేనేజర్ అండ్ హోటల్ జనరల్ మేనేజర్ హోటల్ లెమన్ ట్రీ ప్రీమియర్ రా 20., షకుల్ పంత్ హోటల్ మేనేజర్ ఓక్‌వుడ్ రెసిడెన్సీ హైదరాబాద్, శామ్యూల్ బెర్థెట్, డైరెక్టర్, అలయన్స్ ఫ్రాంకైస్ ఆఫ్ హైదరాబాద్ ఏ 22., క్రిస్టిన్ డెబోజ్, ఫ్రెంచ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహిళా పైలట్లలో, ప్రియాంక దాస్ రాజ్‌కకటి, స్పేస్ సైంటిస్ట్ అండ్ ఆర్టిస్ట్, సౌమిత్ర పహారి, జనరల్ మేనేజర్, హోటల్ మెర్క్యూర్ హైదరాబాద్., చెఫ్ శంకర్ కృష్ణమూర్తి డైరెక్టర్ ఫ్యూజన్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ అండ్ వియోలా ఎఫ్9 గౌర్మెట్ క్యాటరింగ్. ఎర్నెస్ట్ ఇమ్మాన్యుయేల్ డైరెక్టర్, ఐఐహెచ్ఎం హైదరాబాద్ ఆర్ఎస్పీపీ భాస్వాని, కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఆధునిక వైర్లు మీ గృహాలు, భవిష్యత్తు కోసం సురక్షితమైన ఎంపిక: గుల్షన్ కుమార్

హైదరాబాద్, మార్చి 26: గృహాలు మీటర్ల వైర్‌తో చుట్టబడి ఉంటాయి, అవి మా లైట్లు ఫ్యాన్‌ల నుండి మా పెద్ద ఉపకరణాల వరకు ప్రతి గదికి శక్తిని అందిస్తాయి. తరచుగా దాచబడే ఈ వైర్ల ప్రవాహం మన అవసరాలన్నింటినీ అనుమతిస్తుంది మరియు మన జీవితాలను సౌకర్యవంతంగా చేస్తుంది. తప్పు వైర్ ఎంపిక అయితే దానితో పాటు ప్రాణాంతకమైన ప్రమాదాలు మరియు అనారోగ్యాల ప్రమాదాన్ని తెస్తుంది.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ వారి 2019 నివేదిక ప్రకారం విద్యుదాఘాతం వల్ల ప్రతిరోజూ దాదాపు 30 మంది భారతీయులు చనిపోతున్నారు. తీగలు మన చుట్టూ ఉంటాయి మరియు అవి తరచుగా దాచబడటం వలన వాటి ప్రమాదాలను మరియు అవి మన ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని గుర్తించలేవు. తక్కువ-నాణ్యత గల వైర్లు షార్ట్ సర్క్యూట్‌లను ప్రేరేపించే అవకాశం ఉంది మరియు తరచుగా మానవ ఆరోగ్యానికి అత్యంత హానికరమైన సీసం,కాడ్మియం వంటి విషపూరిత మూలకాలను కలిగి ఉంటుంది.ఇంట్లో భారీ ఉపకరణాల కోసం తక్కువ-నాణ్యత గల వైర్లను ఉపయోగించడం వలన అవి ఎక్కువ మొత్తంలో కరెంట్ తీసుకోవడం వలన వినాశకరమైనది కావచ్చు. నాసిరకం తీగలు హాట్ స్పాట్‌లను ఉత్పత్తి చేసే అవకాశం ఉంది, ఈ పరిస్థితులలో ఇన్సులేషన్ క్షీణిస్తుంది మరియు ఇది షార్ట్ సర్క్యూట్‌లు మరియు మంటలకు దారి తీస్తుంది. నివాస గృహాల మంటల సమయంలో ఎక్కువ మంది మరణాలు కాలిన గాయాల కంటే పొగ పీల్చడం వల్ల సంభవిస్తాయని అనేక అధ్యయనాలు వెల్లడించాయి.వినియోగదారులు తమ ఇళ్లలోకి తీసుకువచ్చే వైర్‌ల గురించి తెలుసుకోవడం మరియు తక్కువ-నాణ్యత కలిగిన వైర్‌లను కొనుగోలు చేయడం వల్ల కలిగే నష్టాలను అంచనా వేయడం చాలా అవసరం. మనస్సాక్షికి కట్టుబడి ఉన్న వైర్ మరియు కేబుల్ తయారీదారులు తమ తయారీ ప్రక్రియలను స్వీకరించారు మరియు తక్కువ మొత్తంలో విషపూరిత మూలకాలతో వైర్‌లను ప్రవేశపెట్టారు. ఇది దీర్ఘకాలిక సీసం మరియు హెవీ ఎలిమెంట్ ఎక్స్పోజర్ ప్రమాదాల నుండి వినియోగదారులను రక్షిస్తుంది.ఆధునిక తీగలు ఈరోజు మీ ప్రియమైన వారి జ్వాల రిటార్డెంట్, తక్కువ పొగ మరియు తక్కువ హాలోజన్ లక్షణాల ద్వారా వారి భద్రతకు హామీ ఇస్తున్నాయి. అగ్నిమాపక అత్యవసర సమయంలో ఇంటి తీగలు తరచుగా కాలిపోవడం వల్ల దట్టమైన నల్లటి మేఘం పొగను విడుదల చేస్తుంది, అది గుడ్డిగా మరియు ఊపిరాడకుండా చేస్తుంది; అధునాతన తీగలు ఒక మందమైన తెల్లటి ప్లూమ్‌ను మాత్రమే విడుదల చేస్తాయి, ఇది భద్రతకు సులభంగా తరలింపును అనుమతిస్తుంది.ఈ వాస్తవాల వెలుగులో వినియోగదారులు తమ కుటుంబాలు సురక్షితంగా ఉన్నారనే సౌలభ్యంతో వారు సులభంగా నిద్రపోయేలా సాంకేతికంగా అభివృద్ధి చెందిన వైర్‌ల వైపు గట్టి ప్రయత్నం చేయాలి. వైర్‌లోని క్రింది ఐదు లక్షణాలు అన్ని గృహాలకు తప్పనిసరిగా ఉండాలి అని అన్నారు.

ఎంసీడీ బిల్లుపై అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తాం : కేజ్రీవాల్

న్యూఢిల్లీ, మార్చి 26: పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సవరణ (ఎంసీడీ) బిల్లును అధ్యయనం చేస్తున్నామని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. అవసరమైతే ఎంసీడీ బిల్లును కోర్టులో సవాల్ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

నగరపాలక సంస్థ ఎన్నికలను నిలిపివేసేందుకే ఎంసీడీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ముందుకు తెచ్చిందని కేజ్రీవాల్ ఆరోపించారు. వార్డుల సంఖ్యను 272 నుంచి 250కి కుదించడం అంటే డీలిమిటేషన్ కిందకు వస్తుందని దీని అర్థం ఎన్నికలు నిర్వహించరాదని కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోందని ఆయన దుయ్యబట్టారు. ఈ బిల్లు ద్వారా ఎంసీడీ కేంద్రం కనుసన్నల్లోకి వెళుతుందని ఆరోపించారు.

ప్రస్తుతం ఢిల్లీలో ప్రాంతాలవారీగా మూడు నగరపాలక సంస్థలుండగా వాటిని ఒక కార్పొరేషన్‌లో విలీనం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం శుక్రవారం లోక్‌సభలో ఎంసీడీ బిల్లును ప్రవేశపెట్టింది. దేశ రాజధానిలో మూడు మున్సిపల్ కార్పొరేషన్లను విలీనం చేసే బిల్లును ప్రజాస్వామ్యానికి ముప్పుగా ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా అభివర్ణించారు.

అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్ విద్యార్థులకు అంతర్జాతీయ జి.కె ఒలంపియాడ్ అత్యుత్తమ ఫలితాలు,అత్యధిక పతకాల పంట

కరీంనగర్ , మార్చి 26: (నేటినిజం ప్రతినిధి): స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ - టెక్నో స్కూల్ నిర్వహించినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ నరేందర్రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పలు పోటీ పరీక్షలలో జనరల్ నాలెడ్జ్ చాలా కీలకంగా వ్యవహరిస్తుందని మరియు వాటిలో విజయాలు సాధించడానికై ఎంతగానో ఉపకరిస్తుందని వారు అభిప్రాయ పడ్డారు . ప్రతి విద్యార్థి సమాజంలోని విషయాలను సమగ్రంగా సముచితంగా తెలుసుకోవాలని వారు చెప్పారు . ఇందులోని విషయాలు కేవలం ఇప్పటికే కాకుండా రాబోయే రోజులకు కూడా చాలా ఉపయోగపడుతుందని చెప్పారు . విద్యార్థులు జి.కె.లోని విషయాలను క్రమం తప్పకుండా పుస్తకపఠనం మరియు వార్తా పత్రికలను చదవడం ద్వారా పెంపొందించుకోవాలని మరియు వివిధ సంస్థల వారు నిర్వహించేటువంటి పలు ప్రతిభా పరీక్షలలో ఘన విజయాలు సాధించి ఇతరులకు దీటుగా నిలవాలని తెలియజేశారు . జి.కె. ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో వార్షిక విద్యాప్రణాళికలో భాగంగా ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తూ అందులో అత్యుత్తమంగా రాణించిన వారికి వివిధ పరీక్షలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు .

ఈ క్రమంలో గత నెలలో ఖ్యాతిగాంచిన పోటీ పరీక్షల సంస్థ అయిన ఎయస్.ఓ.ఎఫ్ . వారు నిర్వహించినటువంటి అంతర్జాతీయ జి.కె ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి 17 మంది విద్యార్థులు విశేష ప్రతిభను కనబరచడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందారని చెప్పారు . టి . ఆధిత్య విహాన్ 3 వ తరగతి , యం . లిఖిత్ 3 వ తరగతి , హంసిక మర్రి 3 వ తరగతి , ఆర్.అవని 4 వ తరగతి , మోక్ష అప్పాల 4 వ తరగతి , సుహాన్ ఎరుకల 4 వ తరగతి , అబ్దుల్ వసీ 7 వ తరగతి , చైతన్య క్రిష్ణ కొక్కుల 7 వ తరగతి , నక్షత్ర రెడ్డి కరివేద 7 వ తరగతి , చిన్నయి మర్రి 8 వ తరగతి , వీర హేమంత్ అఖిలగు ండల 8 వ తరగతి , సరణి చంద్ర నల్ల 8 వ తరగతి , తన్విత రెడ్డి దేవి రెడ్డి 8 వ తరగతి , ప్రగణ్య పుదారి 9 వ తరగతి , ఆశ్రిత పారుపాటి 9 వ తరగతి , శ్రీవిద్య అన్నం 9 వ తరగతి , రుత్విక్ దేవరకొండ 10 వ తరగతి అంతర్జాతీయ స్థాయిలో రజత పతకాలతో పాటు ప్రశంస పత్రాలను కైవసం చేసుకున్నారని వారు చెప్పారు . అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటినందుకు మరియు పతకాలను కైవసం చేసుకునందకు పుష్పగుచ్చాలతో పాటు జ్ఞాపికలను అందేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు నమోదు చేయాలని ఆకాంక్షించారు .

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు .

ముగిసిన ఏఐసీసీ భేటీ-పెరిగిన ధరలపై దేశ వ్యాప్తంగా ఆందోళనలు

న్యూఢిల్లీ, మార్చి 26:ఏఐసీసీ సమావేశం ముగిసింది. మూడు గంటలపాటు ఈ భేటీ కొనసాగింది. వచ్చే నెల దేశవ్యాప్తంగా పెరిగిన ధరలపై ఆందోళనలు చేపట్టనున్నారు. సామాన్యుడి నడ్డి విరుస్తున్న పెట్రోల్, గ్యాస్, ఇతర నిత్యావసర ధరలపై వచ్చేనెల దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ. ఢిల్లీలో మూడు గంటలపాటు కొనసాగిన ంఐఅఅ మీటింగ్‌లో పార్టీకి పునర్‌వైభవం తేవడంతోపాటు ఎన్డీయే ప్రభుత్వంలో ధరల పెరుగుదల అంశంపై రాజీలేని పోరాటం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చింది కాంగ్రెస్ పార్టీ. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవంతో సమూల ప్రక్షాళనపై దృష్టి పెట్టింది . అంతర్గత కుమ్ములాటలతో కొట్టుమిట్టాడుతున్న పార్టీని గాడిలో పెట్టేందుకు కసరత్తు చేశారు. పార్టీని బతికించుకోవడంతోపాటు పూర్వవైభవం తెచ్చేలా చర్చించారు. అయితే పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి బదులు ప్రియాంకాగాంధీ హాజరయ్యారు. రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి పై పలు సూచనలు, అభిప్రాయాలను నాయకులు అధిష్టానికి విన్నవించారు. ఈ భేటీలో సంస్థాగత నిర్మాణంపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. పెరుగుతున్న పెట్రోల్ ధరలకు నిరసనగా.. ఏప్రిల్ 7న రాష్ట్రాల రాజధానుల్లో నిరసనలతో పాటు 'థాలీ బజావో' పేరిటా ఆందోళనలు నిర్వహించాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది. దీంతోపాటు.. బీజేపీపై పోరాటానికి త్వరలో పూర్తి కార్యాచరణ ప్రకటించనున్నారు.

వరుసగా నాలుగో రోజు పెరిగిన పెట్రోల్ ధరలు..

హైదరాబాద్, మార్చి 26: మరోసారి పెట్రో పిడుగు పడింది. పెట్రోల్ ధరలు భగభగమంటున్నాయి. వరుసగా నాలుగో రోజు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటర్ పెట్రోల్‌పై 89 పైసలు, డీజిల్‌పై 86 పైసలు పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన పెట్రోల్ ధరలతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ. 111.80కి చేరింది. డీజిల్ ధర రూ. 98.10గా ఉంది. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 98.61 కాగా, డీజిల్ ధర రూ. 89.87, ముంబైలో పెట్రోల్ ధర రూ. 113.35 కాగా, డీజిల్ ధర రూ. 97.55గా ఉంది.

మరోవైపు, పెట్రో ధరల పెంపును నిరసిస్తూ విపక్ష ఎంపీలు శుక్రవారం లోక్‌సభలో పెద్దయెత్తున నిరసనలు వ్యక్తం చేశారు. ఎన్నికలు ముగియగానే కేంద్రం పెట్రోబాదుడుకు దిగిందని మండిపడ్డారు. అనంతరం లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు.

'షాప్ లోకల్' ప్రచారాన్ని ప్రారంభించిన వికేసీ ప్రైడ్

హైదరాబాద్, మార్చి 26:భారతదేశంలోని ప్రముఖ పాదరక్షల తయారీదారు వీకేసీ ప్రైడ్ కస్టమర్లను సమీపంలోని దుకాణాలకు ఆకర్షించడానికి మరియు స్థానిక దుకాణాల వ్యాపారాలు వృద్ధి చెందడానికి ఒక ప్రత్యేకమైన 'షాప